తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 31 జనవరి 2025 | పేజీలు-23

## వికసిత భారత్ కోసం
# ప్రతి ఒకరు ప్రతిభింభించాలి

**సికింద్రాబాద్/కంటోంమ్మెంట్ . 30 (ప్రజా జ్యోతి )..**

అభివృద్ధి భారతం (వికసిత భారత్ ) కలల సాకారానికి యువతను ప్రోత్స హించాల్సిన అవసరం ఉందని , దీనికోసం ప్రతీ ఒకరు ప్రతిభింభించాలి అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.. నేషనల్ ఇన్స్టిట్యూట్- మిగతా2లో



## అక్రమ గంజాయి రవాణాపై
# ఉక్కు పాదం

మునిపల్లి పోలీసు, సిసియస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో నిషేదిత 32 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

1-మహీంద్ర బొలేరో పికప్, 1-మహీంద్రా బోలెరో, షిఫ్ట్ కార్, 10- సెల్ ఫోన్లు మరియు రూ: 50,000/- సీజ్

పోలీసుల అదుపులో ఏడుగురు నేరస్తులు : వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావు





**సంగారెడ్డి , జనవరి 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లాలోని మునిపల్లి మండల పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ సంజీవ రావు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు తేది: 30.01.2025 నాడు ఉదయం 10.00 గంటల సమయంలో కొండాపూర్ సి.ఐ డి వెంకటేశ్, మునిపల్లి ఎస్.ఐ యం.రాజేష్ నాయక్, సిబ్బంది మరియు సిసియస్ సిబ్బందితో కలిసి మునిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో గల కంకోల్ టోల్ ప్లాజా వద్ద %చీం%-65 రోడ్డు పై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, ముంబాయి వైపు నుండి హైదరాబాద్ వైపు అనుమానాస్పదంగా వస్తున్న వైట్ కలర్ మహీంద్ర బోలెరో పికప్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అట్టి బోలెరో పికక్ వాహనం డ్రైవరు సీటు వెనుకల ప్రత్యేకంగా క్యాబిన్ తయారు చేసి అందులో 32 కిలోల - మిగతా2లో



# ఆకట్టుకునే కథనాల రూపకల్పనపై వర్క్ షాప్..

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖతో కలిసి జేఎన్ఏఎఫ్ఏయూలో నిర్వహించిన డాన్సింగ్ ఆటమ్స్ స్టూడియోస్

వేవ్స్ లో భాగంగా నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్'లో పాల్గొనాలంటూ విద్యార్థులకు పిలుపు

2

# రిటైల్ మార్కెట్ అభివృద్ధికి సహకరించండి



**సికింద్రబాద్/ కంటోన్మెంట్.30(ప్రజా జ్యోతి)..**

రాష్ట్రంలో అతి పెద్ద వ్యవసాయ కూరగాయల మార్కెట్ యార్డు ప్రకనే ఉన్న రిటైల్ మార్కెట్ సమస్యలను పరిష్కారించాలని మెడ్చేల్ జిల్లా బిజెపి కన్వీనర్ మక్కాల నర్సింగ్ రావు అకాంక్షించారు. బోయినపల్లి అంబేద్కర్ వ్యవసాయ కూరగాయల మార్కెట్ కమిటి చైర్మెన్ గా నియమితులైన ఆనంద్ బాబును గురువారం రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ సభ్యులతో కలసి ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్లో జరుగుతున్న వ్యాపారాలు, రైతుల విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మక్కాల నర్సింగ్గారావు మాట్లాడుతూ గతంలో ఏర్పాడిన సమస్యలు, రైతులకు మోసం జరగకుండాచూడటంతో పాటు, వారికి కల్పించే వసతులపై చైర్మెన్ ఎప్పటికప్పుడు తెలుసుకుని ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. మార్కెట్ అన్నీ రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బల్రాజు, బీఆర్ఎస్ నాయకులు నాగేష్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహాన్ని వినతిపత్రం సమర్పణ

జాతిపిత మహాత్మాగాంధీ కు శిరస్సు వంచి వందనాలు

ఓ మహాత్మా.. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించు..

ఈ దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు..

ఈ చేతకాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించు..

ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు..



## ఆకట్టుకునే కథనాల రూపకల్పనపై వర్క్ షాప్..

హైదరాబాద్ : అంతర్జాతీయ దృశ్య శ్రవ్య వినోద సదస్సు (వేవ్స్)లో భాగంగా నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్' పోటీల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచడం కోసం నగరంలోని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో డాన్సింగ్ ఆటమ్స్ స్టూడియోస్ తో కలిసి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ విద్యార్థుల కోసం గురువారం వర్క్ షాప్ నిర్వహించింది. 'అన్ లాకింగ్: స్టోరీ టెల్లింగ్ వర్క్ షాప్' పేరుతో నిర్వహించిన ఈ వర్క్ షాప్ సందర్భంగా ప్రముఖ రచయిత - దర్శకురాలు, విజువల్ యానిమేషన్ స్టూడియో డాన్సింగ్ ఆటమ్స్ డైరెక్టర్ శ్రీమతి సరస్వతీ బుయ్యాల మాట్లాడుతూ.. ప్రేక్షకులకు, సంబంధిత రంగంలో నిపుణులను హత్తుకునేలా విద్యార్థులు కథలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తమలోని కథకులను ఆవిష్కరించడం ద్వారానే దేశ సృజనాత్మక భవితను దేదీప్యం చేయగలరని వ్యాఖ్యానించారు. ప్రభావవంతమైన ప్రదర్శనల రూపకల్పన ప్రధానమైన అంశమని ఆమె తెలిపారు. నిధులు, భాగస్వామ్యాలను పొందడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. మీడియా, వినోద రంగాలకు చెందిన అంతర్జాతీయ సదస్సు వేవ్స్ లో భాగంగా వచ్చే నెలలో నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్' పోటీల్లో పాల్గొనాల్సిందిగా విద్యార్థులను ఆమె కోరారు.

**జేఎన్ఏఎఫ్ఏయూలో వర్క్ షాప్**

క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ (సీఐసీ)కు భారత్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులైన, నిపుణులైన సృజనకారుల నుంచి విశేష స్పందన లభించింది. 70 వేల మందికి పైగా నమోదు చేసుకోగా, రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ఈ పోటీ విభిన్న నేపథ్యాలకు చెందిన వ్యక్తులు, బృందాల దృష్టిని ఆకట్టుకుంది. తద్వారా ప్రభావవంతమైన సృజనాత్మకత, ఆవిష్కరణల కోసం సమగ్ర వ్యవస్థను ఏర్పరుస్తోంది. ప్రణాళికాబద్ధంగా ఎంపిక చేసి నిర్వహిస్తున్న 31 చాలెంజిల్లో.. సంగీతం, ప్రకటనలు, గేమింగ్, యానిమేషన్, వీఎఫ్ఎక్స్, చిత్ర నిర్మాణం, కామిక్స్, ఎక్స్ఆర్/వీఆర్, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా వంటి విస్తృతశ్రేణి సృజనాత్మక విభాగాలున్నాయి. ప్రస్తుతం ఔత్సాహిక సృజనకారుల నుంచి నిపుణుల వరకు విస్తృత స్థాయిలో కళాకారులు భాగస్వాములవడానికి 25 పోటీల్లో ఇంకా అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను సాధికారులను చేయడంతోపాటు దేశంలోని సుసంపన్నమైన సృజనాత్మక విశిష్టతను చాటడం ఈ కార్యక్రమ లక్ష్యం. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజిలో కళాకారులు భాగస్వాములయ్యారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మంత్రప్రదంగా భావించే 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలను రూపొందించారు. 31 చాలెంజిల్లో 22 పోటీల్లో అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యానికి అవకాశం ఉంది. ఇది అంతర్జాతీయ వేదికపై భారత ప్రతిష్ఠను ఇనుమడింపజేయడం మాత్రమే కాకుండా.. దేశంలో పెద్దసంఖ్యలో ఉన్న సమర్థులైన కళాకారుల ప్రతిభను చాటుతుంది. 35 దేశాల నుంచి కళాకారులు భాగస్వాములవుతున్న ఈ కార్యక్రమం సృజనాత్మక ఉన్నతికి భారత్ ను నిలయంగా నిలపడంతోపాటు అంతర్జాతీయ సహకారాన్నీ పెంపొందిస్తోంది. 'క్రియేట్ ఇన్ ఇండియా' చాలెంజ్ సీజన్ 1 కళాకారులకు ప్రోత్సాహాన్నిస్తూ వారిని సాధికారులను చేస్తోంది. వారి ప్రతిభను చాటడానికి, గుర్తింపును పొందడానికి ఇది విశిష్టమైన వేదికను అందిస్తుంది. దేశ సృజనాత్మక రంగాన్ని బలోపేతం చేయడానికి తోడ్పాటును అందిస్తుంది.

## వికసిత భారత్ కోసం ప్రతి ఒకరు ప్రతిభింబించాలి




-మొదటిపేజీ తరువాయి

ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ ఆఫ్ ఇన్టాలెక్చువల్ డిసబిలిటీ మేథో వైకల్యాలు సంస్థ , అయితే ఈ దివ్యంగన్ బోయినపల్లి మనోవికాస్ నగర్ లో వుంది ఈ సంస్థలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థల్లో శిక్షణపొందుతున్న దివ్యాంగులు తమ ప్రత్యేకతలను చాటుకోవడానికే 30వ జాతీయస్థాయి స్పెషల్ ఎంప్లాయిస్ మీటు రెండు రోజులుగా నిర్వహిస్తున్నది ఈ నేపధ్యం లో గురువారం జరిగిన స్పెషల్ ఎంప్లాయిస్ నేషనల్ మీట్ ముగింపు వేడుకల కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా ఫల్గుణి సంస్థ డైరెక్టర్ %ఎజ% రాంకుమార్ తోకలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు , అనంతరం పలువురు దివ్యంగన్ విద్యార్థులకు బ్యాటరీ వీల్ ఛైర్లు , %బావీ% కిట్లు , వినికిడి యంత్రాలు అందించారు. ఈ సందర్భాముగా గవర్నర్ జిష్టుదేవ్ వర్మ మాట్లాడుతూ .. సామాన్య పౌరులకు ధీటుగా దివ్యాంగులను అన్ని రంగాల్లో సుశిక్షులను చేసి, వారి సాధికారత సాధించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. దివ్యాంగులు తమ ప్రత్యేకతలను చాటుకునేందుకు ఇలాంటి జాతీయ సదస్సులను నిర్వహిస్తుండడం సంతోషకరమని అన్నారు. అంతేకాకుండా %చీ×జూ×ణ% దివ్యాంగుల సంక్షేమార్థం యుడీఐడీ గుర్తింపు కార్డులు, మెరుగైన వైద్యంకోసం నిరామయ ఆరోగ్య కార్డులు, పీఎం దక్ష లాంటి పథకాలను ప్రవేశపెట్టడం శుభపరిణామమన్నారు. స్వయంగా తయారు చేసిన వస్తువులను ప్రదర్శించడమేకాకుండా ఉద్యోగావకాశాలను పొందడానికి ఈ సదస్సులో దేశ నలుమూలల్లోని 11వివిధ రాష్ట్రాలకు చెందిన 150 మంది దివ్యాంగులు పాల్గొనగా, దివ్యాంగులకు ఉద్యోగావకాశాలను కల్పించేందుకు 16వివిధ సంస్థలు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. ఈ సదస్సుద్వారా ఉద్యోగావకాశాలుపొందిన దివ్యాంగులు తమను తాము నిరూపించుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిపిడ్ దయల్ విభాగాధిపతి శ్రీనివాస్, డాక్టర్ శ్రావణ్, ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి రవాణాపై ఉక్కు పాదం

-మొదటిపేజీ తరువాయి

ఎండు గంజాయి (08) ప్యాకెట్స్ ఉన్నట్లు గుర్తించి స్వాధీనపరుకోవడం జరిగింది. బొలెరో పికప్ వాహన డ్రైవరుతో సహా అట్టి బొలెరో వాహనానికి పైలెట్ గా వస్తున్న మహీంద్రా బొలెరో వాహనం మరియు షిఫ్ట్ కారు లను 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

నిందితుల వివరాలు:

%ూ%1) బికాస్సుమార్మాలీ తండ్రి బిధ్యధర్మాలి, వయస్సుబీ32 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్/వ్యవసాయం, నివాసం అంతరాబాగ్రామం, గజపతి జిల్లా, ఒడిశా రాష్ట్రం.

%ూ%-3) దూకల్లైవసంత్బాబురావు తండ్రి:బాబురావుడుక్లే, వయస్సు:40 సంవత్సరాలు, నివాసం గోస్వాడి, పరండాగోస్వాడి తాలూక, అనలా, ఉస్మానాబాద్, మహారాష్ట్ర రాష్ట్రం.

%ూ%-4) హన్మంత్రామదాస్పవార్తండ్రి రామదాస్పవార్, వయస్సు:52 సంవత్సరాలు, నివాసం రోహోకల్ గ్రామం, పరండా తాలూక, ధరషు జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం.

%ూ%-5) సునీల్ కుమార్ సాహూ తండ్రి రమేష్ చంద్ర సాహూ, వయస్సు:34 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్,: విద్యుత్ శాఖలో డ్రైవర్, బ్రహ్మపూర్, నీలాద్రి బిహారీ, 4వ లైన్ బ్రహ్మపూర్ సదర్, గంజం ఒడిశా రాష్ట్రం.

%ూ%-7) సంతన్హాని, తండ్రి గంగాధర్హానీ, వయస్సుబీ25 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి (%దీదీూ%) 3వసంవత్సరం, బెరాహ్పూర్, నివాసం ఘుసిమాంబగ్రామం, ఒడిశా రాష్ట్రంలోని పుడమరి జిల్లా.

%ూ%-8) అక్షయకుమార్గమంగో తండ్రి జోసెఫ్గమంగో, వయస్సు:25 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి (%దీూఒ%) 3వ సంవత్సరం బినాయక ఆచార్య డిగ్రీ కళాశాల, బెహ్రాంపూర్, నివాసం బలిబాద గ్రామం, గజపతి ఒడిశా రాష్ట్రం.

%ూ%-9) రాజ్కుమార్బర్ధన్, తండ్రి స్టీఫెన్బర్ధన్, వయస్సు:21 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి (ఆర్ట్స్ 3వసంవత్సరం) శ్రీరామ్కళాశాల, ఒడిశా రాష్ట్రం, కాశీనగర్లో గైబావిలేజ్ %�ం% పోస్ట్, గైబాయోడిషా రాష్ట్రం.

నేరప్రవృత్తి: ఒడిశా రాష్ట్రంలోని గజపతి జిల్లాకు చెందిన బికాస్సుమార్మాలీ, రావు సాహెబ్ గెనాకాలే, దూకల్లైవసంత్బాబురావు, హన్మంత్రామదాస్పవార్ లు గ్యాంగ్ గా ఏర్పడి, బికాస్ కుమార్ మాలీ ఒడిష రాష్ట్రంలో ఎండు గంజాయిని సేకరించి, ఎవరికి తెలియకుండా కార్లలో మరియు ప్రత్యేకంగా క్యాబిన్ తయారు చేసిన బోలెరో వాహనాలలో మహారాష్ట్రకు తీసుకువచ్చి, అక్కడి నుండి రావు సాహెబ్ గెనాకాలే, దూకల్లైవసంత్బాబురావు, హన్మంత్రామదాస్పవార్ ల సహాయంతో కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, గుల్బర్గా, మహారాష్ట్ర లోని పూణే , సోలాపూర్, మాలెగావ్, వాశి మరియు గోవాకు చెందిన వారికి అమ్మి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నారు. మిగతా ఇద్దరు నేరస్తులు 1.రావు సాహెబ్ గెనాకాలే, 2.కృష్ణ పరారీ లో ఉన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మిగాత వారిని కూడా త్వరలో అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందన్నారు.

స్వాధీనపర్చుకొన్న సొత్తు వివరాలు : 32 కిలోల ఎండు గంజాయి, నగదు రూ: 50,000/-లు, (1). %దీశ్రీవతీశీ ాఱఐబజూ జవప్లఱఎశ్రీవ చీశీ. ాఱ07ూా8332, (2). దీశ్రీవతీశీ జవప్లఱఎశ్రీవ చీశీ. ాఱ02దీ2873, (3) ాఃఱట ఝతీ చీశీ. వీఎ 4ూఖ%1747 మరియు 10- సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు.

పరారీలో ఉన్న నిందితుల వివరాలు:

1. రావు సాహెబ్ గెనాకాలేతండ్రి గెనాకాలే , గ్రామం : సాలసే , తాలూకా కర్మల , జిల్లా సోలాపూర్ , మహారాష్ట్ర,
2. కృష్ణ గ్రామం : ధిగమ్ పోడ్ గ్రామం , గంజాం జిల్లా , ఒడిష రాష్ట్రం

ఈ విలేకరుల సమావేశంలో డి.వెంకటేశ్ సిఐ కొండాపూర్ సర్కిల్, యం రాజేష్ నాయక్ ఎస్ఐ మునిపల్లి, వి.శివ కుమార్ ఇన్స్పెక్టర్ సిసియస్ సంగారెడ్డి, పి.రాము నాయుడు ఇన్స్పెక్టర్ సిసియస్ సంగారెడ్డి, శ్రీకాంత్ ఎస్ఐ సిసిఎస్, మరియు సిసియస్ సిబ్బంధి మాణిక్ రెడ్డి ఏఎస్ఐ, హెడ్.కానిస్టేబుల్ రెఖ్య, కానిస్టేబుల్స్ మతీన్, శశి, అన్వర్, సలీం, ప్రశాంత్, వందాస్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ మరియు మునిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీద పడ్డ బండరాళ్లు... తల్లి, కూతురు దుర్మరణం

మెదక్ : సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బతకడానికి కూలిపనులకు పోతే.. బతుకే లేకుండా పోయింది. బండరాళ్లు మీద పడి తల్లీకూతురు ప్రాణాలు కోల్పోయారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరిలో విషాదం జరిగింది. ఉపాధి హామీ పనులు చేస్తుండగా బండరాళ్లు మీద పడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను హుటాహుటీన సమీప ఆసుపత్రికి తరలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా బండరాళ్లు మీద పడడంతో కందారపు సరోజన.. ఆమె కుమార్తె మమత అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సహాయకచర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికి తీశారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లీకూతుళ్ల మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## వృద్ధులకు వైద్యం, ప్రయాణాలలో రాయితీలు కల్పించాలి

హైదరాబాద్ : సీనియర్ సిటిజన్లకు ప్రస్తుతం ఉన్న టికెట్ రాయితీని రైల్వే శాఖ రద్దుచేసింది. కేవలం కింది బెర్త్ మాత్రమే కేటాయిస్తోంది. జనరల్ టికెట్ మినహా స్లీపర్, ఆపై తరగతులకు కనీసం కొంత శాతాన్ని ఇవ్వడం సీనియర్ సిటిజన్లను గౌరవించడమే.కాని 60-70 ఏళ్ల వాళ్ల ప్రయాణాలు తక్కువ ఉంటాయి. 70 దాటితే అవి చాలా అరుదు. వయస్సు మీరిన వారి వల్ల ఉత్పాదక ఉండదనే ఆలోచన సరైనది కాదు. పెన్షనర్లు ప్రభుత్వ సర్వీసులో ఉన్నప్పుడు అన్ని పన్నులు ప్రభుత్వానికి చెల్లించారు. ఇప్పుడు ఆరోగ్య బీమా వంటి పన్నులు చెల్లిస్తున్నారు. ఈ స్థితిలో పెన్షన్ అన్ని అవసరాలకు సరిపోదు. ఈ పరిస్థితులను ప్రభుత్వం వాస్తవ దృష్టితో చూసి, తగిన రక్షణ కల్పించడం భావ్యం. వృద్ధులకు వీలైనంత వరకు వైద్యం,

## రేనివట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి పదవి విరమణ

**– పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి అంకిత భావంతో పనిచేయాలి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి30:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో రేనివట్ల గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగి పదవి విరమణ సర్వ సాధారణ మని, శేష జీవితం ఆనందంగా గడపాలని మద్దూరు మున్సిపాలిటీ కమిషనర్ నాగరాజు అన్నారు.గురువారం రోజు మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. పదవి విరమణ పొందిన పంచా యతీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీలో 20 సంవత్సరాలు దేశ సేవలో పని చేస్తూ పదవి విరమణ పొందిన తర్వాత కూడా నేను ఇంకా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనలతో మళ్లీ పంచాయతీ కార్యదర్శి గా ప్రజలకు సేవ చేయాలని వచ్చాను అని అన్నారు.3 సం.లు పంచాయతీ కార్యదర్శి గా అంకితభావంతో పని చేసి విధి నిర్వహణలో అడుగడుగునా ప్రజలకు అందుబాటులో ఉండి అందరికీ సేవ చేశానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినటు వంటి గ్రామ ప్రజలకి మరి నాతోటి సిబ్బందికి అందరికీ ధన్య వాదాలు అని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలరాజ్, వెంకటేష్, జిల్లా అధికారులు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎనుముల తిరుపతి రెడ్డి

**– సీఎం సహానిధి డబ్బులు పేదలకు వరం:కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి30:**



నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి చెందిన యం. సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ నడుముకు వెన్నెముక్క ఆపరేషన్ కావడంతో ఆసుపత్రి ఖర్చులకోసం సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవడంతో ప్రభుత్వం నుండి రిపోర్టర్ సాయిలు కు రూ.67500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కావడంతో మంజూరైన చెక్కును గురువారం రోజు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి, బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషిచేసిన పిఎసిఎస్ చైర్మన్ నర్సిములుకు బాధితుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, నిడ్జింత తిరుపతి రెడ్డి, నిడ్జింత విజయ్, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింఫనీ హెయిర్ ఫాల్ కంట్రోల్ గీజర్లు విడుదల

**ముషీరాబాద్, జనవరి 30 (ప్రజా జ్యోతి) :**




జుట్టు రాలడానికి కారణాలలో ఒకటైన కఠినమైన నీటిని మృదువైన నీరుగా మార్చే, హానికరమైన రసాయనాలు, అవక్షేపాలను ఫిల్టర్ చేసే 9-లేయర్ పురోపాడ్ టెక్నాలజీతో కంపెనీ వాటర్ హీటర్ల శ్రేణిని విడుదల చేసినట్లు సింఫనీ లిమిటెడ్ చైర్మన్, ఎండీ అచల్ బకేరి గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింఫనీ లిమిటెడ్ గ్రూప్ సిఇఒ అమిత్ కుమార్ తో కలసి ఆయన మాట్లాడుతూ ఇది స్మార్ట్ బాత్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సుతో నడిచే భారత దేశపు మొదటి వాటర్ హీటర్ అన్నారు.

## కుష్టు బాధితులకు వివక్ష లేకుండా ప్రేమతో సేవ చేయాలి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మహాత్మా గాంధీ ఆశయం మేరకు కుష్ట వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.మహాత్మా గాంధీ వర్ధంతి,అమరవీరుల స్మారక దినోత్సవంలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కుష్టు బాధితులకు వివక్ష లేకుండా ప్రేమతో సేవ చేయాలని, సమాజంలో వ్యాధిపై అపోహలను తొలగించి అవగాహన పెంచాలని అన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలను గౌరవిస్తూ, కుష్టు వ్యాధి బాధితులకు మద్దతుగా,వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడానికి ప్రతిజ్ఞ గావించారు.సమాజంలో ఎవరైనా చర్మంపై స్పర్శ కోల్పోయి మచ్చలు కలిగి ఉంటే,వాటిని తాకినప్పుడు నొప్పి కలగనప్పుడు దానిని కుష్ఠ వ్యాధిగా నిర్ధారించాలన్నారు.కుష్టు వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వ్యక్తులు ఉంటే,వారిపట్ల శ్రద్ధ వహించి వారికి సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలో పూర్తి చికిత్స తీసుకునేలా సూచనలు అందించాలన్నారు. వ్యాధిగ్రస్తులను సొంత కుటుంబ సభ్యుల్లాగా భావించి, వారికి అవసరమైన సలహాలు అందించి చికిత్సలు అందే




విధంగా కృషి చేయాలని తెలిపారు.వారిపట్ల ఎలాంటి వివక్ష చూపరాదని ,ఆత్మ గౌరవాన్ని భంగం కలిగించకుండా వారితో ప్రవర్తించాలని కోరారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయం చేయదగినదని, సకాలంలో చికిత్స పొందితే అంగవైకల్యాన్ని నివారించవచ్చున్నారు.కుష్టు వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన పెంచే విధంగా సందేశాలను విస్తృతంగా ప్రచారం చేస్తాను.మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ రావు,జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప,ఏ.ఓ వీరభద్రప్ప,జిల్లా అధికారులు,కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## "గాంధీ ఆశయాలను కాపాడుకుందాం - మతోన్మాద గాడ్సేలను తరిమికొడదాం"

**–జగద్గిరిగుట్టలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహింపు**

**కుత్బుల్లాపూర్ జనవరి 30(ప్రజా జ్యోతి )**

జగద్గిరిగుట్ట:మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జగద్గిరిగుట్టలో ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గూడ వరమ్మ కార్యాలయంలో జరిగిన ఈ కార్య క్రమంలో ఐ. న్. టి. యూ. సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ, "గాంధీజీ అహింసా మార్గాన్ని అనుసరించి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు. కులమత భేదాలు లేకుండా సమాజాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని ఆశించారు. అయితే, కొంతమంది మతోన్మాదులు గాంధీ ఆశయాలను తుంగలో తొక్కి, సమాజంలో విభేదాలు సృష్టిస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తూ బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలను పరిరక్షించేందుకు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ గాంధీకి



ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు ఏం. జనార్ధన్, మహిళా నాయకులు జైమంగ తిరుపతమ్మ, యువసేన నాయకులు సాయి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.

## కుల మత విభేదాలు ఉండొద్దు సాంఘిక అసమనతలపై అవగాహన సదస్సు



**–పౌర హక్కుల దినోత్సవంలో తాహసిల్దార్ తారసింగ్**

**తాండూర్ జనవరి 30 ప్రజా జ్యోతి :**

గ్రామాలలో ఎవ్వరు కూడ కులమత విభేదాలు పెట్టుకొని పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తాహసిల్దార్ తారా సింగ్, కరన్ కోట్ ట్రైనింగ్ ఎస్సై జిబేర, సాంఘిక సంక్షేమ వసతి గృహం వార్డెన్ గోవిందులు సూచించారు. తాండూరు మండలం వీర్శేటిపల్లి గ్రామంలో రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమవసతి గృహం ప్రతినిధులు ,గ్రామ పంచాయతీ సంయుక్తంగా గురువారం రోజు పౌర



హక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాండూర్ తాహసిల్దార్ తారా సింగ్, సాంఘిక సంక్షేమ వసతి గృహం వార్డేన్ గోవిందు లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన విధంగా ప్రజలందరూ కూడ సమాన హక్కులను కలిగి ఉంటారని చెప్పారు. తక్కువ ఎక్కువ కులాలు అంటూ అగ్ర కులానికి చెందిన ఎవరు కూడా అవమానపరంగా ప్రవర్తించిన మానవ హక్కులకు భంగం కలిగించినట్లు భావించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలోని దేవాలయాలలో కాని బడిలో కానీ అసమానతలు చూపించరాదన్నారు. అందరు కూడా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవ్వరైనా సరే పౌర హక్కులకు భంగం కలిగి స్తే చర్యలు ఉంటాయని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ ఐ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి,స్థానిక గ్రామస్తులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# హరీష్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చౌడారం గ్రామస్తులు

చిన్నకోడూర్ ,జనవరి 30 (ప్రజా జ్యోతి):

మండల పరిధి చౌడారం గ్రామస్తులుచిన్నకోడూర్ నుండి చూడడం వరకు మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు రెన్యూవల్ కోసం కోటి 50 ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూరు .చేయించిన మాజీ మంత్రి శాసనసభ్యులు హరీష్ రావు లకు చౌడారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే, హరీష్ రావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కామిని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మతో కలిసి మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా సిద్దిపేట ప్రాంతాన్ని దాదాపుగా అన్ని రోడ్లను కూడా బీటీ రోడ్లుగా మార్చి ఎప్పటికప్పుడు రోడ్ల పర్యవేక్షణలో గుంతలు పడితే రెన్యూవల్ కోసం ప్రభుత్వ ద్వారా నిధులు సేకరించి రోడ్లను రెన్యూవల్ చేస్తూ ప్రజల శ్రేయస్సును కోరుతున్న హరీష్ రావు మా ప్రాంతానికి ఒక వరమని దేవుడిచ్చిన గిఫ్ట్ అని వారు అన్నారు సిద్దిపేట ప్రాంతానికి మాజీ మంత్రి ,ఎమ్మెల్యేహరీష్ రావు లేకుంటే సిద్దిపేట అభివృద్ధి జరిగేది కాదని



అదృష్టం కొద్దీ యువ నాయకుడిగా సిద్దిపేటకు అరంగేట్రం చేసిన హరీష్ రావు ప్రజల శ్రేయ తన శ్రేయస్సుగా అనునిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటూ అటు అభివృద్ధితో పాటుగా ఇటు ప్రజా ఆరోగ్యాలను కాపాడడానికి తన వంతు కృషి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ములకల కనకరాజు ,జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ,మేడికాయల వెంకటేశం ,ఏమి రెడ్డి ,భూమిరెడ్డి మాజీ సర్పంచులు బాలయ్య కనకయ్య ,ఇట్టబోయిన శ్రీనివాస్ కొండం రవీందర్ రెడ్డి ,గుండెల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరటాలకు సీపీఐ పార్టీ పునాది

**– ఏం, బాల నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,**

నాగర్ కర్నూల్ జనవరి 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలో మారేపల్లి సీపీఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలలోకి అడుగుపెట్టిన సందర్భంగా గురువారం సిపిఐ పార్టీ జండాను ఆవిష్కరించడానికి ముఖ్య అతిథులుగా ఏం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ పార్టీ పుట్టి 1925 డిసెంబర్ 26 2024 నాటికి, 99 సంవత్సరాలు పూర్తిచేసుకుని 100 సంవత్సరంలోకి వచ్చినప్పటికీ సిపిఐ పార్టీ పుట్టినప్పటినుంచి మొదట ఏ ఆశయం కోసం అయితే పార్టీ నిర్మాణం కర్తవ్యాలను తూచా తప్పకుండా ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ భారతదేశ వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తరుణంలో ప్రతిఘటనలు పోరాటాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి ప్రజల ప్రజా పాలన కనుగుణంగా చట్టాలు తెచ్చే విధంగా ఆనాటి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కరెంటు విద్యుత్ ఉద్యమంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బషీర్బాగులో జరిగినటువంటి విద్యుత్తు చార్జీలను తగ్గించాలని విరోచోహితమైన పోరాటాలు నిర్వహిస్తే అందులో చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో గుర్రాల తోటి తొక్కించి తుపాకులతోటి సిపిఐ పార్టీ నాయకులు ముగ్గురు కాల్చి చంపడం జరిగిందన్నారు,



అయినా పోరాటం చేయడంలో ఎప్పుడు సిపిఐ పార్టీ వెనుకడుగు వేయలేదని అదేవిధంగా గత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు పిల్ల ఇండ్ల కోసం, నిరుపేదలకు భూమి కోసం, ఎన్నో పోరాటాలు ద్వారా పేదలకు ఎర్ర జెండా ఎప్పుడు అండగా ఉంటుందని పోరాటాలు సిపిఐ పార్టీకి కొత్త కాదు అని సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు లోకి అడిగిపెట్టిన సందర్భంగా ఇంకా ఎన్నో పోరాటాల ద్వారా ప్రజలకు చేరువై సొంత ఇంటి పండుగలాగా సంవత్సరం పాటు నిర్వహించుకోవాలని సిపిఐ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి, ఆంజనేయులు, తిమ్మాజిపేట మండల కార్యదర్శి షేక్ ఖాజా మైనుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కేశమల శివకృష్ణ, సిపిఐ గ్రామ నాయకులు, బాలస్వామి ఆంజనేయులు రాములు దేవయ్య శ్రీశైలం బాలకృష్ణయ్య ఇసాక్ రహిమాన్, తదితరులు పాల్గొన్నారు,

## ఉపాధ్యాయురాలు కోకిల పదవి విరమణ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి):

శేరిలంగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 34 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన బి కోకిల ఉద్యోగ విరమణ అభినందన సభ లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో భాగంగా గడ్డం ప్రసాద్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గడ్డం ప్రసాద్ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించడం జరిగింది.అనంతరం పదవి విరమణ చేస్తున్న కోకిల ని శాలువాతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగింది. అనంతరం సాయి బాబా ని పాఠశాల సిబ్బంది సత్కరించి మెమొంటో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్యామల,సురేష్ గౌడ్,ఎ ఎ పి సి చైర్మన్ వీణమ్మ, రంగారెడ్డి జిల్లా పిఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, శేర్లింగంపల్లి మండల అధ్యక్షులు హనుమంత్, ప్రధాన కార్యదర్శి



రవీందర్ రెడ్డి ఉపాధ్యాయ నాయకులు గాలి నరహరి, శివరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడమే లక్ష్యం

**– శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**




నారాయణఖేడ్:

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్లాస్టిక్ రహితంగా పట్టణంగా మార్చడమే లక్ష్యమని శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణంలోని వివిధ దుకాణాలు తనిఖీ చేస్తూ 50 కిలోల ప్లాస్టిక్ ను పట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో వివిధ దుకాణాలలో తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణ యజమానులకు, వ్యాపారులు ప్లాస్టిక్ని వాడకుండా నియంత్రించాలని కోరారు. ప్రజలకు ఏదో అలవాటు చేస్తే వాళ్ళు అదేవిధంగా కొనసాగుతారని తెలిపారు, ఇకనుండి ప్లాస్టిక్ వాడితే ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని తెలిపారు. ప్రజలకు ప్లాస్టిక్ వాడకుండా ఉత్తేజపరచాలని కోరారు, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పట్టణ వాసులు సహకరించాలని కోరారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**– అహింస మార్గంలో జీవనం కొనసాగించాలి**

**– అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు**



నాగర్ కర్నూల్ జనవరి 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ప్రతి ఒక్కరూ సమాజంలో హింస మార్గాన్ని వీడి అహింసా మార్గంలో జీవనం కొనసాగించాలని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని పాత బజార్ లోని గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం ఏర్పాటు దిశగా మన అందరం ప్రయత్నాలు కొనసాగించాలని మున్సిపల్ చైర్మన్ వ్యాఖ్యానించారు. పెద్ద పెద్ద సమస్యలను ఆయన శాంతి మార్గంలో సాధించవచ్చు అని మహాత్మా గాంధీ నిరూపించారని. ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. సమాజం లో ప్రతి ఒక్కరు ద్వేష రాగాలు వీడి ప్రేమతో మెలగాలని మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు కపిలవాయి శేఖర్, కౌన్సిల్ సభ్యులు ఆకుల వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబ్ టెక్స్ టైల్స్ ఇండియా రైట్స్ ఇష్యూ ప్రారంభం

Globe Textiles
( India ) Ltd.
Superior Quality

ముషీరాబాద్, జనవరి 30 (ప్రజా జ్యోతి) :

వస్త్రాలు, కాటన్ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్స్, హోమ్ టెక్స్ టైల్స్, ఫ్యాన్సీ ఫ్యాబ్రిక్స్ తయారీలో నిమగ్నమైన గ్లోబ్ టెక్స్ టైల్స్(ఇండియా) లిమిటెడ్(ఎన్ఎస్ ఈ-గ్లోబ్) రూ.4504 లక్షల రైట్స్ ఇష్యూకు తొలిరోజు 14.69 శాతం సబ్ స్క్రైబ్ అయిందని గ్లోబ్ టెక్స్టైల్స్ ఇండియా(లిమిటెడ్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భావిక్ పారిఖ్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రైట్స్ ఇష్యూ జనవరి 24 న సబ్ స్క్రిప్షన్ కోసం ప్రారంభమైందని, ఫిబ్రవరి 6న ముగుస్తుందన్నారు. జనవరి 24న షేరు ముగింపు ధర రూ.3.78తో పోలిస్తే రైట్స్ ఇష్యూ ధర రూ.3గా ఉందన్నారు. గ్లోబ్ టెక్స్ టైల్స్ షేర్లను సొంతం చేసుకోని ఇన్వెస్టర్లు గ్లోబ్ టెక్స్ టైల్స్ రైట్స్ రైట్స్ రైట్స్(ఎన్ఎస్ ఈ సింబల్ గ్లోబ్-ఆర్ ఈ1) కొనుగోలు చేయడం ద్వారా రైట్స్ ఇష్యూలో పాల్గొనవచ్చన్నారు. శుక్రవారం ఈ ఎక్స్ఛేంజ్ లో 67.85 లక్షల గ్లోబ్-ఆర్ ఈ1 రైట్స్ ఎంటైటిల్ మెంట్ ట్రేడింగ్ జరిగిందన్నారు. గ్లోబ్-ఆర్ఈ1 రూ.0.61 వద్ద ప్రారంభమై, రూ.0.72 వద్ద గరిష్టాన్ని, రూ.0.55 వద్ద కనిష్టాన్ని, రూ.0.58 వద్ద ముగిసిందన్నారు. ఆన్ మార్కెట్ హక్కులను వదులుకోవడానికి జనవరి 31 చివరి తేదీ అని పేర్కొన్నారు.

## బస్టాండ్ పనులను వేగవంతం చేయండి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- నూతన బస్టాండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



చేవెళ్ల జనవరి 30(ప్రజా జ్యోతి):

చేవెళ్ల నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ పనులను వేగవంతం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ పనులను ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన బస్టాండ్ పనులు దాదాపుగా పూర్తయ్యాయన్నారు. త్వరలో నూతన బస్టాండ్ ను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. నూతన బస్టాండుకు హెచ్ఎండిఏ వారు ఆరు కోట్లు నిధులు ఇవ్వడం జరిగిందని హెచ్ఎండిఏ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, వైస్ చైర్మన్ రాములు, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, బుర్ల మహేష్, గిరిధర్ రెడ్డి, ప్రభు అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అనవసరపు ఆరోపణలు

- బడుగు వర్గాల యువకుడు రాజకీయాల్లో ఉండకూడదా!
- నిరాధరమైన ఆరోపణలు చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు ఉంటాయి.
- కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు.



మేడిపల్లి (ప్రజా జ్యోతి) :

నిరుపేద కుటుంబంలో పుట్టి రెక్కలు ముక్కలు చేసుకోని కుటుంబ సభ్యుల మద్దతుతో రాజకీయాల్లోకి వచ్చి అటు రాజకీయాల్లో ఇటు వ్యాపారంలో ఎదుగుతున్న తనపై కొందరు వ్యక్తులు నిరాధారామైన ఆరోపణలు చేస్తూ తనతో పాటు, తన కుటుంబ సభ్యులను మానసిక క్షోభకు గూరి చేస్తూ తనను ఇబ్బందుల పాల్జేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు అన్నారు. గురువారం నాడు దేవేందర్ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేఖరుల తో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ లోని రిక్షపుల్లర్ కాలనీలో తన తండ్రి రిక్ష కార్మికుడిగా, నా తల్లి పలు ఇండ్లలో పని చేసి మమ్మల్ని ఈ స్థాయికి వచ్చానని నేను చదువు పూర్తి కాగానే ప్రయివేటు ఉద్యోగం చేసుకుంటూ కుటుంబ సభ్యుల సహకారంతో చిన్నపాటి వ్యాపారం మొదలు పెట్టి ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. అయితే 2020 సంవత్సరంలో వచ్చిన కార్పొరేషన్ ఎన్నికలలో తనను పోటీ చేయకుండా అడ్డుకున్నారని అయిన పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి గెలిపించానని అన్నారు.అప్పటి నుండే తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి తనపై తప్పుడు కేసులు పెట్టించి తనను ఇబ్బందుల పాల్జేశారను వాపోయాడు. నేను ఉన్న లేకున్నా మా కాలనీలో జరిగే ప్రతి అంశాన్ని తనకు ఆపాదిస్తూ తనపై లేని పోని ఆరోపణలు చేస్తూ తనను తన కుటుంబాన్ని అప్రతిష్టకు గురి చేస్తున్నారని అన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొంతమంది బోడుప్పల్ పెద్దమనుషులు నోరు తెరిస్తే బతుకువచ్చినోళ్ళు అని మా ఇండ్ల దగ్గరికి వచ్చి దాడులు చేస్తున్నారు.బూతులు తిడుతున్నారు. అంటే బ్రతికి వచ్చిన వాళ్ళు రాజకీయం చేయొద్దా నా యువసేన మిత్రులను తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది చేస్తున్నారు. కొంతమంది పత్రిక మిత్రులు నాపై తప్పుడు రాతలు రాస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో నా భవిష్యత్తు లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ గొడవ జరిగిన కొంతమంది నా పేరుతో మీడియా ముందల నోటికి వచ్చినట్లు మాట్లాడు తున్నారు. ఇక్కడ గొడవలు జరగడానికి కారణం బోడుప్పల్ కొంతమంది పెద్ద మనుషులు సృష్టిస్తున్నారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు దేవేందర్ నగర్ కాలనీ అధ్యక్షులు దుప్పల్లి భగవంతు, మాల్ల కృష్ణ, జోగు సుధాకర్, మొగిలిపాక శంకర్, కాటం స్వామి, బైరు మధు, కట్ర బీరప్ప, స్థానిక శశి కుమార్, మురళి గౌడ్, ఏనుగు శ్రీశైలం, జన్న ధర్మయ్య, నకిర్త సోమేశ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ అభివృద్ధిపై పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది: వి జగదీశ్వర్ గౌడ్

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ సంవత్సరపు జిహెచ్ఎంసి నిధులు అని శాఖల సమన్వయంతో పనులు చేపట్టాలి



శేరిలింగంపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి,గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, జీహెచ్ఎంసి మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్.నేడు ప్రవేశపెట్టిన గ్రేటర్ హైదరాబాద్ బడ్జెట్ సమావేశంలో నిధుల కేటాయింపుపై ప్రతి అంశంపై క్లుప్తంగా మాట్లాడి శేరిలింగంపల్లి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని నగర మేయర్ గారిని కోరిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నెలకొనే డ్రైనేజ మరియు మంచినీటి సమస్య పరిష్కారానికి, సీసీ రోడ్డు మరియు ఇతర మౌళికవసతుల సమస్యలపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.ప్రజలు కష్టపడి సంపాదించిన స్థలంలో ఈరోజు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోతుంది.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నాలాల అభివృద్ధి పనులు చేపట్టాలి. దళారులు, టౌన్ ప్లానింగ్ సిబంది ప్రజలను ఎంతో ఇబంధులు గురిచేస్తున్నారు. యూ.సి.డి డిపార్ట్మెంట్ (ఆర్పీ, సమైక్య మహిళ (గ్రూప్) అభివృద్ధి కొరకు రూ.17.00కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషం.రోడ్లు, బ్రిడ్జి, సి.ఆర్.ఎం.పి,ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిధులు మంజూరు. నూతన స్ట్రీట్ లైట్లు ఏర్పాటు సంతోషకారం, మరిన్ని స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలి,వాటి మరమ్మతులు చేపట్టాలి.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్కుల అభివృద్ధి కోరారు కేటాయించిన నిధులు సక్రమంగా అమలు చేసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఉన్న అనేక పార్కుల అభివృద్ధి వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో టాక్స్ అస్సెస్మెంట్ చేయడం ద్వారా జి.హెచ్.ఎం.సి కి నిధులు సమకూర్చుకునే అవకాశం ఉంటుంది,తద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోకుల్ ఫ్లాట్స్,అయ్యప్ప సొసైటీ,సర్వే నెంబర్ 80,పాపి రెడ్డి కాలనీ ఇలా అనేక కాలనీ/బస్తి ప్రజలు అక్కడ నివాసం ఉండే ప్రజలకు మేలు చేసే అవకాశం ఉంది.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకోకుండా అన్ని చర్యలు అధికారులు చేపట్టాల్సిందిగా సూచించారు జగదీశ్వర్ గౌడ్.

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీఆర్ఎస్ నాయకులు

కీసర/జనవరి/30(ప్రజా జ్యోతి)

మహాత్మ గాంధి వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ 2023 తెలంగాణా రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో 420 హామీలిచ్చి మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 420 రోజులు అయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు నిరసనగా 9వవార్డు పరిధిలోని బాపూజీ నగర్ కాలనీలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించిన నాయకులు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు తెళ్ళ శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్స్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, కౌకుట్ల అనంత్ రెడ్డి, కౌకుట్ల మమత కృష్ణా రెడ్డి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,నాయకులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, బండారి శ్రీకాంత్ యాదవ్, యాకయ్య, చంద్రయ్య, సత్యంరాజు, చెంది శ్రీనివాస్,యాదయ్య,లింగం,సోనారం చౌదరి,లక్ష్మణ్,అరుణ్, శ్రీనివాస్,సంపత్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించు

**- కాంగ్రెస్ 420 హామీలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం..**
**- 420 హామీలను వెంటనే నెరవేర్చాలని పీర్జాదిగూడ బీఆర్ఎస్ శ్రేణుల నిరసన..**

**మేడిపల్లి (ప్రజాజ్యోతి):**

ఓ మహాత్మ కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నగర పరిధిలో గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికి 420 రోజులు అయిన సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారెంటీలు, 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు



మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, యాసారం శ్రీనివాస్, కర్రే కుమార్, వెంకన్న, శంకర్, కిరణ్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు



**- కలెక్టరేట్ లో సంస్మరణ దినోత్సవం**

**సంగారెడ్డి , జనవరి 30, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుల సంస్మరణను శహీద్ దివాస్‌గా పాటిస్తు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవంను నిర్వహించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే



సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భముగా డిఆర్ఓ మాట్లాడు తూ దేశానికి గాంధీ మహాత్మా అందించిన త్యాగాన్ని సిద్ధాంతాలను స్మరించుకునే రోజు అని ,జనవరి 30 శహీద్ దివాస్ గా పాటిస్తున్నారని అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలు భారతదేశానికి మాత్రమే కాదు ప్రపంచా నికి మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. చూపిన మార్గాలు ఈనాటికీ సమాజానికి అవసరమని అన్నారు.అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ పరమేష్ , జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10 నుండి బోయినపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు.

**- బోయినపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం లో బ్రహ్మోత్సవాల కర పాత్రలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యుల తో జంపన్న ప్రతాప్..**

**సికింద్రబాద్/కంటోన్మెంట్ 30(ప్రజా జ్యోతి).**

కంటోన్మెంట్ న్యూ బోయిన్ పల్లి న్యూ సిటి కాలనీ లో ని వెంకటేశ్వర స్వామి ఆలయం 23 వ 23 వ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి ఈ నేపథ్యం లో బ్రహ్మోత్సవాల గోడ పత్రికలూ , కరపత్రాల విడుదల కార్యక్రమం గురువారం ఆలయ ప్రాంగణం లో నిరవహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కంటోంమ్నెట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు ,ఆలయ ముఖ్య సలహాదారు జంపన ప్రతాప్ ఫల్గుణి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్య క పూలు నిరవహించినా వాటిని విలేకరుల సమక్షం లో విడుదల చేశారు ఈ సందర్భాముగా .ఆలయ అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 10 నుండి 15 వరకు వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిరవహిస్తునట్టు తెలిపారు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు.ఆరు రోజులు



జరిగే బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి దేవుని కృప కు ఆశీనులు కావాలని అన్నారు. విరాళాలు అందించాలన్న భక్తులు నేరుగా దేవాలయం కార్యాలయం లో సంప్రదించాలని కోరారు, కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్ రావు,లక్ష్మణ్, ఆత్మానంద రెడ్డి, పోకూరి మోహన్ రావు, జగన్నాథం, యాదయ్య, నర్సింగ్ రావు,పెంటా రెడ్డి,ధర్మవీర్,స్థానికులు బండి శ్రీనివాస్, కారం పూడి నారాయణ, ప్రధాన అర్చకులు పవన్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీవి 420 హామీలు

**- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి.**




**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆరోపిస్తూ బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం గురువారం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ అమలు కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీ లు 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. రైతుబంధు ఇప్పటివరకు అడ్రెస్ లేదని, రైతు భరోసా ప్రజాభిప్రాయ సేకరణపేరుతో కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ ,మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్ ,కొత్త చక్రపాణి గౌడ్ ,కాటేపల్లి రామచంద్రా రెడ్డి ,మీసాల యాదగిరి ,బోడగల్ల సదనాంద్ ,శ్రీధర్ గౌడ్ ,కామగల్ల నరసింహ ,బొమ్మకు విశ్వనాథ్ ,తాల్క శత్రజ్ఞ ,పి.వి సురేష్ కుమార్, చంటీ శ్రీనివాస్, ఎమ్.శ్రీకాంత్ ,ఉప్పరి విజయ్,శేషి ,సిహెచ్ .వినయ్ ,కె.మల్లేష్,కె.సత్యం రెడ్డి,జడిగే మురలి యాదవ్ ,రాజిరెడ్డి,శ్రీనివాస్ యాదవ్ ,కె.రవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలు

**తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థుల ప్రథమ కర్తవ్యం**

**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :**



నేటి విద్యార్థులే రేపటి నవభారత నిర్మాతలని హీరో సుమన్అన్నారు. గురు వారం భాగ్యనగర్ కాలనీ లోని నారాయణ పాఠశాల ఈకేపీ బ్రాంచ్ కి హీరో సుమన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం మన ప్రథమ కర్తవ్యం అని అలాగే మీ ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్ట పడుతున్న ఉపాధ్యాయుల మాటలను వింటూ బోధనలను శ్రద్ధా సక్తులతో నేర్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అలాగే విద్యార్థులకు దేశం పట్ల ఉండవలసిన బాధ్యతలను గుర్తు చేస్తూ ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా మాదక ద్రవ్యాలకు వీలైనంత దూరంగా ఉండి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పిల్లల మనోధైర్యం మానసిక వికాసత్వం మరియు శారీరక సామర్థ్యాలను పెంచు కోవడానికి పిల్లలకు కరాటే మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిని చదువుతోపాటు నేర్పించాలని తల్లిదండ్రులకు విన్నవించారు. ఈ సందర్భంగా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా పాఠశాలలోని ఉత్తమ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం వేణుగోపాల్, ప్రిన్సిపాల్ లక్ష్మి సుజాత, ఆర్ఐ కృష్ణ నాథ్, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన బీఅర్ఎస్ నాయకులు



**కీసర/జనవరి/30(ప్రజా జ్యోతి)**

మహాత్మ గాంధి వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ 2023 తెలంగాణా రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో 420 హామీలిచ్చి మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 420 రోజులు అయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు నిరసనగా 9వవార్డు పరిధిలోనీ బాపూజీ నగర్ కాలనీలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించిన నాయకులు ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు తెళ్ళ శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్స్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, కౌకుట్ల అనంత్ రెడ్డి, కౌకుట్ల మమత కృష్ణా రెడ్డి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, నాయకులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, బండారి శ్రీకాంత్ యాదవ్, యాకయ్య, చంద్రయ్య, సత్యంరాజు, చెండి శ్రీనివాస్, యాదయ్య, లింగం, సోనారం చౌదరి, లక్ష్మణ్, అరుణ్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## 25 కొత్త బస్సుల కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కీ విన్నవించాం:

**- శాసనసభ్యులు. డాక్టర్ పి సంజీవరెడ్డి**



**కల్హే ర్. 30. జనవరి. ప్రజా జ్యోతి..**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆర్టీసీ డిపోకు నూతనంగా 25 బస్సులు కేటాయించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కోరినట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. జాతీయరోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో పరిధిలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భద్రతపరంగా పెళ్లి శుభకార్యాలకు గాని. దూర ప్రయాణాలకు అవసరాన్ని బట్టి ఆర్టీసీ బస్సులను ఎన్నుకోవాలని. ఆర్టీసీ డ్రైవర్లు మంచి శిక్షణ పొందిన వారుగా ఉంటారని భద్రతకు మారు పేరు ఆర్టీసీ అని మన నారాయణఖేడ్ డిపోకు ఉత్తమ అవార్డు పొందిన డ్రైవర్లు ఉన్నారని వారికి నా యొక్క శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరు ప్రతి ఒక్క కార్మికునికి నా యొక్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ వైస్ ఛైర్మన్ దారం శంకర్, నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం, కార్మికులు. అధికారులు ఉన్నతగా అధికారులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా మురుగు కాల్వ నిర్మాణం పనులు - ఆపై నాసిరకం

**శంకర్ పల్లి జనవరి 30( ప్రజా జ్యోతి)**



మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో( పతేపురం ) మురుగు కాలువ నిర్మాణం పనులు అసంపూర్తిగా వదిలేశారు. ఆపై పనులు నాసిరకంగా జరిగాయని వార్డు మాజీ కౌన్సిలర్ జొన్నాడ రాములు ఆరోపిస్తున్నారు. శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ని ఎనిమిదో వార్డు పత్తేపురం అంబేద్కర్ భవన్ నుంచి రైల్వే లైన్ కాంపౌండ్ వాల్ వరకు సుమారు 270 మీటర్లు మురుగకాల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా మెయిన్ రోడ్డు వరకు సుమారు 200 మీటర్ల వరకి మురుగు కా లువ నిర్మించి వదిలేశారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నాసిరకంగా పనులు చేసి చేతులు దులుపుకున్నాడని ఆరోపించారు. మురుగు కాలవ నిర్మాణం పనుల్లో నాసిరకమైన స్టీల్ వాడాడని, ఇసుక వాడకుండా డస్ట్ మాత్రమే వినియోగించాడని ఆరోపించారు. మురుగు కాలువపై పైకప్పు రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై మాజీ కౌన్సిలర్ రాములు దృష్టికి తీసుకెళ్లగా ఆయన మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ యాదయ్య అసిస్టెంట్ ఇంజనీర్ సాయి కిరణ్ కు ఫోన్ చేస్తే కూడా స్పందించలేదని మాజీ కౌన్సిలర్ రాములు ఆరోపించాడు. మురుగు కాలువలో ఇసుక లేకుండా కేవలం డస్ట్ వాడుతూ సైడ్ వాల్స్ నిర్మించాలని ప్లాట్ఫారం కూడా లెవలింగ్ సక్రమంగా చేయకపోవడంతో అక్కడక్కడ నీరు నిలబడుతుందని.ఈ విషయమై మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేద్దామని ఫోన్ చేసిన వారు ఫోన్ లో స్పందించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలలో వాహనాలు రాకపోకలకు గాను సిమెంట్ స్లాబులు నిర్ణీత సైజు కంటే ఎక్కువ మోతాదులో వేయడంతో కాలనీలకు వెళ్లలేక పోతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కిషన్ రెడ్డి 5 సంత్సరాలు కేంద్ర మంత్రి గా ఉండి రాష్టనికి ఏమైనా ఉపయోగం ఉందా

**- ముఖ్యమంత్రి నివాసం మీ లెక్క ప్యాలస్ కాదు దొర**

**- మీలా గడీల పాలన మాది కాదు, మాది ప్రజా ప్రభుత్వం**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :**

బాధ్యత రహితంగా మాట్లాడుతున్నకేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి దావోస్ పర్యటన ను, కంపెనీలను నెగటివ్ ప్రచారం చేస్తూన్నారని, హామీలు అమలు చేస్తలేరని బిఆర్ఎస్ నాయకులు చేస్తూన్న ధర్నాల పై గురువారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కిషన్ రెడ్డి మీరు 5 సంత్సరాలు కేంద్ర మంత్రి గా ఉండి రాష్టనికి ఏమైనా ఉపయోగం ఉందా.. మీరు అధ్యక్షులు గా ఉన్నప్పుడు పార్టీ ఎదిగిందా.. బండి సంజయ్ పుణ్యమా అని పార్టీ పైకి వచ్చింది. మూసి ప్రాంతంలో ఉంటూ వాళ్ళు ఓట్లేస్తే గెలిచి మూసి వాసన నుండి ప్రజలును బయట వేయలేకపోయారు అని, దేశం ఇంత ఆర్థిక ప్రగతి సాధించింది అంటే రాజీవ్ గాంధీ ఆలోచనతోనే 60 సంత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం విధానం వలనే మోదీ ఇప్పుడు ప్రశాంతంగా పాలన సాగిస్తునారు అన్నారు. దేశంలో లెఫ్టిస్ట్, హిందుత్వం అన్నీ ఉండాలి. గద్దర్ గురించి బండి సంజయ్ అవక్కులు చేవాక్కులు మాట్లాడుతున్నారని, అంబేద్కర్, గద్దర్, గాంధీ అందరిని అవమానించేలా మాట్లాడుతున్నరు. అంబేద్కర్ పాలన కొనసాగుతుంది అంబేద్కర్ నియమాలు పాటిస్తుంది బీజేపీ అని అంటున్నారు. కేంద్ర బీజేపీ పాలనలో భారతదేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి మతతత్వ పార్టీ అని కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందని విమర్శించారు. నరేంద్ర మోడీ అమిత్ షాలు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని, పార్లమెంట్ వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను అవమానించారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్యాలస్ లో కూర్చుని కమాండ్ కంట్రోల్ లో మీటింగ్స్ పెడుతున్నారని హరీష్ రావు మాట్లాడుతున్నారు. మీ హయాంలో ప్రగతి భవన్ లో ఒకరికి లోపలికి అవకాశం లేదు, ఇప్పుడు ఎవ్వరైనా ఎప్పుడైనా వెళ్లొచ్చు. సీఎం అప్పుడు అదే ఇల్లు ఇప్పుడు అదే ఇల్లు మీలా గడీల పాలన మాది కాదు అని అన్నారు. మీలాగా వందల ఎకరాల భూములు అమ్మలేదు హరీష్ రావు, మాట్లాడానికి ఇచ్చిన హామీలు అమలు చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తు పాలన సాగిస్తున్నామని అన్నారు. మీరు చేసిన ధర్నాలు చూసి ప్రజలు ఉమ్ముతున్నారు. మొగుణ్ణి కొట్టినమ్మ మొటకాలికి ఎక్కినట్లు ఉంది బిఆర్ఎస్ ధర్నాలు అని అన్నారు. చెప్పిన మాట కంటే ఎక్కువ చేస్తున్నాం మీలాగా గడిలో కూర్చొని నిర్ణయాలు తీసుకోవట్లేదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఓవైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. బిజెపి - బీఆర్ఎస్ ల మధ్య జైలు, బెయిలు బంధం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బ తీయడానికి బీఆర్ఎస్-బీజేపీ కూటమి ప్రయత్నిస్తుందని విమర్శించారు.

## నేటి ప్రపంచానికి గాంధేయమార్గం స్ఫూర్తిదాయకం, మహాత్ముని ఆశయసాధనకు కృషి చేద్దాం

- గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :

మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఘనంగా వారి విగ్రహానికి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, శ్రీకాంత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహాత్ముడి జీవితం ప్రతిఒక్కరికి మార్గదర్శకమని, జాతిపిత మహాత్మాగాంధీ స్మరణీయుడు, పూజ్యనీయుడు అని అన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు. తరతరాల బ్రిటిష్ సామ్రాజ్య వాద పాలన నుంచి బానిసత్వం సంకెళ్లు తెంపి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహానుభావుడు అని, భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం గాంధీ జీ చేసిన సేవలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. యువత గాంధీ అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కొనియాడారు. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మించి అయన అయన ఆశయసాధనకు కృషి చేద్దామని అన్నారు. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన జాతిపిత అని అన్నారు. ఈ




కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మహాప్రదర్శనను జయప్రదం చేయాలి

- ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్
- వేల గొంతులు లక్ష డబ్బులు మహా ప్రదర్శన విజయవంతం చేద్దాం

కేశంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి)

మాదిగ గుండెచప్పుడే ఫిబ్రవరి 7న హైదరాబాద్లో వేల గొంతుల లక్ష డప్పుల సంస్కృతిక మహా ప్రదర్శన ఎస్సీ వర్గీకరణ కోసం ప్రతి వ్యక్తి డబ్బుతో వచ్చి రాజధాని గడ్డమీద రణభేరి మోగించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శీను మాదిగ పిలుపునిచ్చారు మాదిగ మాదిగ ఉపకులాలకు భవిష్యత్తు ఉంటుంది ఇప్పటికే నష్టపోయాం ఇంకా ఆలస్యం చేసుడు మాని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే శ్రీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు కొంతమంది స్వార్థపరులైన మాలలు ఒత్తిడికి తలలోగి రాష్ట్ర ప్రభుత్వం మాదిగ మాదిగ ఉపకులాలకు అన్యాయం చేస్తుందని కమిటీల కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు ఇప్పటికైనా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం



తీసుకోవాలని అన్నారు ఫిబ్రవరి 7 లోపు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవ సభ చేసుకుంటాం లేకపోతే ఈ ప్రభుత్వానికి చావు డబ్బు ముగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంజాయి దశరథం జార సురేష్ పంది లింగం సునీల్ దోమరి కుమార్ యాదయ్య ఎం యాదయ్య కేశవులు లక్ష్మయ్య మహేందర్ తిమ్మగాళ్ల భూపాల్ రాజు గోపాల్ మహేష్ హిమగల భూపాల్ అశోక్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన



- టిఆర్ఎస్ పార్టీ నాయకులు

శంకర్ పల్లి జనవరి 30 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్న ఇచ్చిన 420 హామీల లో ఒకటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని శంకర్పల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండి చెర్ల గోవర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ ఇంద్రసేనారెడ్డిలు ఆరోపించారు. శంకర్పల్లి మండలం మహారాజ్పేట్ గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను 420 రోజులు గడుస్తున్నా అమలు చేయకపోవడం పట్ల వారికి మంచి సద్బుద్ధి ఇచ్చి పేదల కోసం హామీలు అమలు చేయాలని ఆలోచన కలిగించాలని బాపూజీకి విజ్ఞప్తి చేశారు. రైతు రుణమాఫీ రైతు భరోసా ఆత్మీయ భరోసా మహిళలకు 2500 నగదు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు అదనంగా తులం బంగారం, ఆటో కార్మికులకు 12000,



వృద్ధులకు పింఛన్ డబ్బులు 2000 నుంచి 4 వేలకు పెంపు ఇలా ఎన్నో పథకాలు ప్రకటించినప్పటికీ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారు విమర్శించారు. రాష్ట్ర విద్యార్థి యువజన నాయకుడు కోమటిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మినహా ఏది అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను ఇలా అన్ని రంగాల వారిని మోసం చేశారని బాపూజీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హామీలు గుర్తుచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మహారాజ్పేట్ గ్రామ మాజీ సర్పంచ్ దోసాద నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీకాంత్ ముదిరాజ్, మహాలింగాపురం మాజీ ఎంపీటీసీ యాదగిరి, మహాలింగాపురం మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, ఉద్యమ నాయకుడు లక్ష్మీనరసింహారెడ్డి, నాయకులు రంగయ్య గారి శ్రీనివాస్, వెంకటరెడ్డి, మాణిక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గౌడిచర్ల నరసింహ, మన్నే లింగం ముదిరాజ్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పాలకులకు బుద్ధి ప్రాప్తించాలని నిరసన



కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, కెపిహెచ్బీ డివిజన్ కార్పొరేటర్, మందడి శ్రీనివాసరావు, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి కెపిహెచ్బీ రోడ్ నంబర్ 1లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటితో 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, ప్రజలకు వాగ్దానం చేసిన 420 హామీలు నెరవేర్చనందుకు నిరసనగా, కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధిని ప్రసాదించాలని విజ్ఞప్తి చేస్తూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్ చౌదరి, అనిత శ్రీపాద, అరుణ శెట్టి, కృష్ణా రెడ్డి, రాజేష్ రాయ్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, మల్లేష్, సంతోష్, రవీందర్ రెడ్డి, జస్వంత్, అశోక్, కిష్టయ్య, నాగేశ్వర్ రావు, జాన్, దినేష్, భాస్కర్ రావు, రమణ, అనిల్, సావిత్రి, భవాని, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించిన కార్పొరేటర్లు



బాలానగర్, జనవరి 30 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్ డివిజన్ జింకలవాడ లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముని విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, ముద్దం నరసింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాలమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి 420 హామీలు అమలు చేసేలా బుద్ధి ప్రసాదించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.

# సత్యము, అహింస మహాత్మా గాంధీ సిద్ధాంతాలు

**- మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి**

**- ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :**

మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను పాటించాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. జాతీయ ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు వరుణ్ చౌదరి సూచనల మేరకు మహాత్మా గాంధీ జ్ఞాపకార్థం, ఆయన వర్ధంతి సందర్భంగా, తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరపున ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ తీవ్ర అన్యాయం జరుగుతున్న తరుణంలో సామాజిక న్యాయం, రాజ్యాంగం చిరస్మరణీయమన్నారు. రాజ్యాంగంపై బిజెపి-ఆర్ఎస్ఎస్‌ల ముందరి దాడి డా. అంబేద్కర్ విలువలకు పెనుముప్పు అని, ఆయన మనకు అందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి, పాలక పాలనలో అణచివేయబడిన సమాజంలోని అట్టడుగు వర్గాలను ఉద్ధరించడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటించామని అన్నారు. దేశం ఇప్పుడు రెండు రకాల శక్తులతో కూడి ఉంది - రాజ్యాంగాన్ని వక్రీకరించి నాశనం చేయాలనుకునే వారు, రాజ్యాంగాన్ని, మన దేశాన్ని, మన విలువలను, మన ప్రజల భవిష్యత్తును రక్షించడానికి తమ ప్రాణాలను పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నవారు ఉన్నారని అన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో దేశ విముక్తి కోసం జరిగిన పోరాటంలో కాంగ్రెస్ పాల్గొన్నట్లే, మనం విజయం సాధించే వరకు పట్టు వదలలేదు, రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వం లో కాంగ్రెస్ కుటుంబం పోరాడుతుందని అన్నారు. మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం యొక్క బోధనలను మేము విశ్వసించడం భారతదేశానికి మా నిబద్ధత అని తెలిపారు. విద్యార్థి సోదరులు చిరకాలం జీవించాలని, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ



**అల్లాదుర్గం జనవరి 30 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆచరణ సాధ్యం కానీ హామీల ఇచ్చి తెలంగాణ సమాజాన్ని వంచించిందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు అంజి యాదవ్ యాదవ్ లు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం గురువారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని గాంధీ విగ్రహానికి నీవాళలు అర్పించి కాంగ్రెస్ మోసపూరిత హామీలను అమలు చేసే బుద్ధి ప్రసాదించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి విజ్ఞప్తి చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరం గడుస్తున్న ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని, ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి, రకరకాల సాకులు చెబుతూ, సర్వేలతో కాలం వెళ్ళబోస్తూ, కొన్ని పథకాలకు కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తో పాటు మంత్రులు అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామ సభల్లో ఎవరైనా ఇచ్చిన హామీలు ప్రశ్నిస్తే పోలీసులతో, కాంగ్రెస్ పార్టీ గుండాలతో దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దశరథ్, జాగృతి జిల్లా నాయకులు కృష్ణ గౌడ్ ,మాజీ కోఆప్షన్ సయ్యద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రజనీకాంత్, నాయకులు మోహన్ రాథోడ్, పవన్ ,.సూర్య కుమార్ .అశోక్ గౌడ్ .నరసప్ప. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి డీఈవో రాధా కిషన్

**అల్లాదుర్గం జనవరి 30 (ప్రజాజ్యోతి)**




అల్లాదుర్గం. విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని మెదక్ డీఈఓ రాధా కిషన్ విద్యార్థులకు సూచించారు. పీఎం సిరి ప్రోగ్రాం లో భాగంగా అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, టైం టేబుల్ ఏర్పాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా చదివితే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులను ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలను శ్రద్ధగా విని చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మోటివేటర్ చేతిరాత నిపుణులు ఇజాజ్ అహ్మద్ విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు. హిందీ భాషలలో అందమైన చేతిరాతను ఎలా రాయాలో బోధించారు. కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ్, ఎస్సై ప్రవీణ్ రెడ్డి,కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, జనార్ధన్, సంజీవయ్య, సత్య నారాయణ .వీరప్ప .గురు చరణం. శ్రీకాంత్ . కృష్ణ రాజరత్నం, సంతోష్. దేవానంద్ తదితరులు ఉన్నారు.

## శాంతి అహింసలనే ఆయుధాలుగా చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చింది మహాత్మా గాంధీ

**-కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**




**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :**

శాంతి అహింసలనే ఆయుధాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మొత్తం భారతదేశానికే జాతిపితగా మారారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్ముడి చిత్రపటానికి రమేష్, స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల స్వయం ఉపాధికి దరఖాస్తుల ఆహ్వానం. జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి.

**కల్హే ర్. 30. జనవరి ప్రజా జ్యోతి..**



సంగారెడ్డి జిల్లా చెందిన దివ్యాంగుల స్వయం ఉపాధి పథకాలకు స్థాపించుట కొరకు దివ్యాంగుల సభ్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి లలితకుమారి పేర్కొన్నారు. లబ్ధిదారునిగా ఎంపికైన వారికి బ్యాంకు లింకేజీ లేకుండా రూ.50వేలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు www.tgobmms.cgg.gov.in 3 ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క దివ్యాంగ సోదరుడు సోదరి మని ఒకే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## అస్సాం డిప్యూటీ స్పీకర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

**చేవెళ్ల జనవరి 30(ప్రజా జ్యోతి):**



అస్సాం డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ ను చేవెళ్ల బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం చేవెళ్ల మీదుగా కర్ణాటక వెళ్తున్న అస్సాం డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ ను చేవెళ్ల మండల బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. కొంతసేపు చేవెళ్లలో విశ్రాంతి తీసుకుని స్థానిక రాజకీయ పరిస్థితులపై పార్టీ శ్రేణులతో చర్చించారు. అస్సాం డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మచ్చేందర్ రెడ్డి అభిషేక్ రెడ్డి వెంకటేష్ గణేష్ మధుకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి త్రినేత్ర కర్ణాకర్ బీరప్ప భార్గవ్ రెడ్డి జయసింహారెడ్డి హర్షిత్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోం మీకు దమ్ముంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయండి

నారాయణఖేడ్:

వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోమని, దమ్ముంటే ప్రజా సమస్యల మీద పోరాటం చేయమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యేకు సవాల్ చేశారు.. స్థానిక క్యాంప్ ఆఫీసులో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్లు త్రాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం మా ప్రభుత్వం అమలు చేస్తుందని నారాయణఖేడ్ డిపోకు అదనంగా 27 బస్సులు మంజూరుకు ప్రతిపాదనలు పంపామని అన్నారు.. కాంగ్రెస్ రాగానే కరెంటు పోయింది అని బురదజల్లే కార్యక్రమం టీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని అన్నారు డిస్కంలో 25వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.. అందుకే మీకు ఇంటికి పంపించారని అన్నారు.. స్థానిక ఎన్నికల్లో కూడా మీకు ఇంటికి పంపించే కార్యక్రమం చేస్తారని అన్నారు. 10 సంవత్సరాలు ప్రజలు మీకు అధికారమిస్తే ప్రజలకు ఏం చేయలేదని మండిపడ్డారు అందుకే మీకు ప్రజలు ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. విద్యుత్ సబ్స్టేషన్లు ఏర్పాటు చేశామని



అన్నారు.. వ్యక్తిగత ఆరోపణలు చేస్తే ఊరుకోమని మండిపడ్డారు. మీకు దమ్ముంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. పది సంవత్సరాలు పాలించి ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేశారని అన్నారు. 20 కోట్లతో ఇండోర్ స్టేడియం కేటాయించడం జరుగుతుందని, ఐటిఐ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవల్గా కాశింపూర్‌ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక

– నవల్గా గ్రామ కమిటీ అధ్యక్షుడు  పి రామకృష్ణ ఉపాధ్యక్షుడు రవి

– కాశింపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు  వీరేశం ఉపాధ్యక్షుడు యాదప్ప

బషీరాబాద్ జనవరి 30 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం నవల్గా కాసింపూర్ గ్రామంలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, అంజిలప్ప, గోపాల్, భీమప్ప, శ్రీశైలం, యాదప్ప, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నవల్గా గ్రామ కమిటీ అధ్యక్షుడు పి రామకృష్ణ, ఉపాధ్యక్షులు రవి, నరసింహులు, ప్రధాన కార్యదర్శి ఎన్ మహేష్, కార్యదర్శి సాయి కృష్ణ, సాహయ కార్యదర్శి మహేష్, అధికార ప్రతినిధి నర్సింలు, ప్రచార కార్యదర్శి బిచ్చప్ప, కార్యనిర్వాహక సభ్యులు, నగేష్ భాజరప్ప శ్రీనివాస్ శ్రీనివాస్ బాలు గోవింద్, కాసింపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరేశం, ఉపాధ్యక్షుడు యాదప్ప భీం రావ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, కార్యదర్శి నరసింహులు, సహాయ కార్యదర్శి సంజీవ్ , అధికార ప్రతినిధి రవీందర్ , ప్రచార కార్యదర్శి నర్సింలు, కార్యనిర్వాక సభ్యులు సాయిలు, రాఘవేందర్ ,నరేష్  ప్రదీప్, శ్రీనివాస్ ,వెంకటేష్ ,లను ఏకగ్రీవ గ్రామపెద్దలసమక్షంలో ఎన్నుకోవడం జరిగింది ఈ



సందర్భంలో గ్రామ కమిటీ  అధ్యక్షులు వీరేశం రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు, మాపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ గ్రామ సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు కాబట్టి మా వంతు శాయ శక్తులుగా సంఘానికి పనిచేస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమానికి మా గ్రామాల తరపునుంచి భారీగా తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది

– మండలం అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా

కొల్చారం ప్రజాజ్యోతి :

2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని  మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని కొల్చారంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ మాట్లాడుతూ డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందనివందల రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్దాలు చెబుతున్నారు. 2021 లోనే కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొన్న విషయం మర్చిపోయారా ఆనాడు కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు. గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు, పట్టణంలో



75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు. రైతుబంధు కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన టైం కు రైతు ఖాతాలో జమ చేసి రైతుల పాలిట ఆపద్బాంధవుడైనాడు కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి సంవత్సర కాలం గడిచిన నేటికీ రైతు భరోసా మాటలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ప్రజా శ్రేయస్సు పై ప్రజల కొరకు తపించే ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగూరు మనోహర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరెంట్ రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, ఎండుగుల కృష్ణ, పాంద్ర వెంకటేశం, ఖదీర్, గ్యాస్ కృష్ణ, ఆంజనేయులు, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బాలానగర్, జనవరి 30 (ప్రజా జ్యోతి) :



బాలానగర్ డివిజన్ పరిధిలోని జింకల వాడ లో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన ఘటన గురువారం బాలా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సిఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. జింకలవాడ పరిధిలో దాదాపు 45 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులకు స్థానికులు సమాచారం అందించారని తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిసరాలను పరిశీలించారు. అతని వద్ద ఊరు, పేరుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదని పేర్కొన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం సాంకేతిక ఆధారాలను సేకరించి అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారన్నారు. బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, సీసీటీవీల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. తలపై బండరాయితో కొట్టి చంపినట్లు ఆనవాళ్లు, ముఖంపై రక్తపు గాయాలు ఉన్నాయన్నారు. ఎక్కడో హతమార్చి ఇక్కడ పడేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఎవరికైన మృతుని ఆచూకీ తెలిస్తే బాలానగర్ పోలీసులకు సమాచారం అందించాలని సిఐ నర్సింహా రాజు కోరారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడోత్సవ్ 2025




పరిగి, జనవరి 30 (ప్రజాజ్యోతి):

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్–పరిగి శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవ్ 2025 పరిగి పట్టణము  మిని స్టేడియంలో నిర్వహించారు. క్రీడోత్సవ్ 2025 లో భాగంగా గెలిచిన విద్యార్థులకి బహుమతుల ప్రధానం కార్యక్రమంలో ముఖ్య అతిథి పరిగి ఎంఈఓ గోపాల్, పరిగి నగర అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, జిల్లా కన్వీనర్ హరీష్ రావ్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నగర కార్యదర్శి గణేష్ నాయక్, శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రిన్సిపల్ మల్లేష్, పూర్వ కార్యకర్త నరసింహ, శ్రీశైలం, ఖేల్ కన్వీనర్ ఎన్.మహేష్ రాథోడ్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్, హాస్టల్ కన్వీనర్ ధనరాజ్, సాయి విశ్వనాథ్, సోషల్ మీడియా రఘు, సేవేంద్రనాథ్, మహేష్, ఎస్ఎఫ్డి కన్వీనర్ భీమ్ రెడ్డి, సాయిగణేష్, గాయత్రి, సంతోషా, అఖిల్, నవీన్, శ్రీధర్, కార్తీక్, శ్రీశైలం, ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన తాహాశీల్దార్ వెంకటేష్

బషీరాబాద్ జనవరి 30 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం అల్లాపూర్ బి ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం రోజు తహసిల్దార్ వెంకటేష్ సందర్శించడం జరిగింది విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారంగా విద్యార్థులకు భోజనం వండి పెట్టాలని టీచర్స్ కు సూచించడం జరిగింది.

## కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**కొడంగల్ జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్ :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్తినీలకు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కొడంగల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గృహ పరిసరాలను, వంటగది, వాష్ రూం గదులను, స్టోర్ రూంలోని బియ్యం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడు తూ విద్యార్తీనీల సంఖ్యకు అనుకూలంగా సదుపాయాలు, లైట్లు , ఫ్యాన్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సరఫరా చేసిన బియ్యంలో నాణ్యత లోపిస్తే తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి బియ్యాన్ని మార్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థినీలతో మాట్లాడుతూ పాఠశాలలో వసతులు ఎలా ఉన్నాయని , వంటలు మంచిగా వండుతున్నారా లేదా భోజన సదుపాయాలు బాగున్నాయా లేదా విద్యా బోధన ఎలా ఉందని తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ బి విజయకుమార్ ప్రత్యేక అధికారిని స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు నూతన ఎస్ఐ గా ఎర్రోళ్ల విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి30:**



నారాయణపేట జిల్లా మద్దూర్ మండల నూతన ఎస్ఐ గా ఎర్రోళ్ల విజయ్ కుమార్ గురువారం రోజు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రామ్ లాల్ నారాయణపేట ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు .గద్వాల్ ఎస్పీ కార్యాలయంలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తూన ఎర్రోళ్ల విజయ్ కుమార్ మద్దూర్ ఎస్ఐగా గురువారం రోజు బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అంతేకాకుండా, మండలంలో శాంతిభద్రతలను కాపాడటానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## మండల నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికిన తానేదార్ పల్లి గ్రామస్తులు

**గజ్వేల్ జనవరి 29ప్రజాజ్యోతి )**



మర్కుక్ మండలం నుండి బదిలీ అయ్యి ములుగు మండలానికి నూతన తహసి ల్దార్గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆరిఫా గారికి తానేదార్ పల్లి గ్రామస్తులు సింగం కనకయ్య యాదవ్,తాజా మాజీ వార్డ్ మెంబర్ ఏంబరి రవికిరణ్ యాదవ్, సింగం మల్లేష్ యాదవ్, గొల్లపల్లి శంకర్ గౌడ్, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాందాల మల్లేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. నూతనం గా ములుగు మండల తహసిల్దార్గా బాధ్యతలు స్వీకరించిన ఆరిపా కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొత్తపల్లి నూతన మండల పరిషత్ కార్యాలయం ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనముల తిరుపతిరెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి30:**




నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల నూతన మండల పరిషత్ కార్యాలయం ప్రారంభోత్సవం విజయవంతంగా జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి హాజరయ్యారు.మండల నూతన మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి మరియు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి మండల అభివృద్ధికి ఈ కార్యాలయం దోహదపడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.మండల పరిషత్ కార్యాలయం యొక్క ప్రారంభం కొత్తపల్లి మండలానికి ఒక ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమం ఇది ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి సహాయ పడుతుంది మరియు మండలం యొక్క అభివృద్ధికి దోహదపడుతుంది అన్నారు.మద్దూర్ ఎంపీడీవో నర్సింహారెడ్డికి కొత్తపల్లి ఎంపీడీవో గా ఇన్చార్జిగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దు బీములు, పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నిడ్జింత మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, నిడ్జింత తిరుపతిరెడ్డి విజయ్, చెన్నప్ప, రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పైన అవగాహన

**- బాలికల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి**

**- జిల్లా సంక్షేమ అధికారిణి కే. సుధారాణి**

**వనపర్తి, జనవరి 30 (ప్రజా జ్యోతి):**



బాలికల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, వారికి అన్ని రంగాల్లో రాణించే విధంగా సహకరించాలని జిల్లా సంక్షేమ అధికారిణి కే. సుధారాణి పేర్కొన్నారు. కొత్తకోటలోని అంగన్వాడి సెక్టార్ మీటింగ్ లో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారు బేటి బచావో బేటి పడావో దశాబ్ది వేడుకలలో భాగంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం పైన అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిణి కే. సుధారాణి హాజరై మాట్లాడారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరమని అందుకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష, 50వేల రూపాయలు జరిమానా ఉంటుందని అన్నారు. బాలికల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, వారికి అన్ని రంగాల్లో రాణించే విధంగా సహకరించాలని పేర్కొన్నారు. అమ్మాయిలకు ప్రభుత్వం ద్వారా చాలా సంక్షేమ పథకాలు ఉన్నాయని వాటన్నిటినీ సద్వినియోగం పరుచుకునే విధంగా మనందరం కూడా వారికి అవగాహన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మమ్మ, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, సూపర్వైజర్ సబిత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**




ఫిబ్రవరి 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య అధికారులకు ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఫిబ్రవరి 10న, నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,నులిపురుగుల నిర్మూలన కోసం పిల్లలందరికీ అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలను వేయించాలని సూచించారు.ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం టాబ్లెట్,రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ బాగా నూరి మీకు చాలా అన్నారు. మూడు నుండి19 సంవత్సరాల వరకు గల పిల్లలకు ఒక టాబ్లెట్ మింగించాలని తెలిపారు. జిల్లాలో 1-19 వయస్సు గల చిన్నారులు, విద్యార్థులు ఒక లక్ష 62 వేల మంది ఉన్నారని పేర్కొన్నారు. పరిశుభ్రత పాటించక పోవడం వల్లనే నులిపురుగులు వస్తాయని, కావున హైజీన్ పాటించటం ఎంతో అవసరమని అన్నారు.మాత్రలు ఇంటికి తీసు కెళ్లకూడదని స్పష్టం చేస్తూ, పిల్లలకు మాత్రలు ఆ సమయంలోనే ఇవ్వాలని ఆదేశించారు. 1నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరేళ్లు నిండి 19 ఏళ్లు వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో మందును పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడి కేంద్రాలలో మాత్రల పంపిణీ సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మాత్రల వల్ల ఏదైనా దుష్ప్రభావాలు కనిపించినట్లయితే, వెంటనే వైద్యపరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. చిన్న పిల్లలకు మాత్రలు ఇచ్చే సమయంలో వాటిని సురక్షితంగా పౌడర్ చేసి,తగిన జాగ్రత్తలతో అందించాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ,ప్రతి పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని సమర్థ సొంతంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని మండల విద్యాధికారులు తమ పరిధిలోని పాఠశాలలకు మాత్రలు అందినట్లు ధృవీకరించేందుకు డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆదేశించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం గురించి ప్రజలకు ముందుగా సమాచారం అందించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో పర్యవేక్షించి, పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు బాధ్యతగా అందించాలని సూచించారు. అనంతరం శిశు మరణాలపై సమీక్ష నిర్వహించి మరణాలకు గల కారణాలు, విశ్లేషణను పరిశీలించారు. ధరూర్, గట్టు, క్యాథూర్ ప్రాంతాల్లో మరణాల సంఖ్య ఎక్కువగా ఉన్నట్టు గుర్తించి, ఈ మూడు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శిశు మరణాలను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి నివేదికను స్పష్టంగా సమర్పించాలని అధికారులకు సూచించారు.అలాగే ,నివారించగ లిగిన, నివారించలేని మరణాల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఒక్క శిశు వు మరణించకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు .ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ వినోద్ కుమార్,జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద,మెడికల్ ఆఫీసర్స్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలను ఇచ్చారు

**–అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చలేక పోతుంది**

**గద్వాల( ప్రజా జ్యోతి) జనవరి 30:**

గద్వాల జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నహామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కురువ విజయకుమార్ డిక్లరేషన్ల పేరుతో,హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అని బాసు హనుమంతు నాయుడు అన్నారు. కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ వి అధ్యక్షుడు ఎండి.మాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పార్టీ నాయకులతో కలిసి,వినతిపత్రం సమర్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని అన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయమంటే రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు అని మండిపడ్డారు.కెసిఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము అని అన్నారు.అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు,వైఫల్యాలను ఎండగట్టాలి అని అన్నారు.రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420



రోజులు గడిచిన విషయానీ బాసు హనుమంతు నాయుడు గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యాచరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీపై ఒత్తిడి తీసు కొస్తామని,ఆ పార్టీ మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తామని వెల్లడించారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను అమలు చేసేవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోనేష్, మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, గంజిపేట రాజు, శ్రీరాములు, పచ్చర్ల శ్రీనివాసులు, బీచుపల్లి, పరశురాముడు, తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య, శ్రీనివాస్, ఆటో ముక్బాల్, నక్క రవి, కురువ బజారి, వీరేష్ గౌడ్, గంగాధర్, ఆంజనేయులు, హనుమన్న, ఆఫ్రిద్, బషీర్, కామేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

**– ఎమ్మెల్యే జనంపల్లి అనిధర్ రెడ్డి**

**కల్వకుర్తి, జనవరి 30 (ప్రజా జ్యోతి):**

రైతు సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండలం తిమ్మన్న పల్లి గ్రామంలోని 20 మంది రైతులకు మంజూరైన స్ప్రింగ్లర్ పైపులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి అన్నివర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగేలా చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతు లందరికీ రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాష మోని రామాంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, నాయకులు పాతర్ల తిరుపయ్య,



సల్వాది శేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆది నారాయణ, ఆర్టికల్చర్ అధికారి మహేశ్వరి, జైన్ కంపెనీ డీలర్ అబ్దుల్ రెహమాన్, నాయకులు ఆఫీస్ బాలకృష్ణ, శ్యామ్, గోరింక నర్సింహ్మా, గంజి యాదయ్య, పాతర్ల చంద్రశేఖర్, బండార్ లాలయ్య, గోరింక శివ, పాతర్ల యాదగిరి, పాతర్ల నర్సింహా, జిడ్డు సహదేవ్, జిడ్డు వెంకటయ్య, జిడ్డు చిన్న జంగయ్య, జిడ్డు కృష్ణయ్య, రమేష్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు

**కల్వకుర్తి, జనవరి 30( ప్రజా జ్యోతి):**



బాపూజీ అహింసా మార్గం అందరికీ అనుసరణీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అహింస ,శాంతి సిద్ధాంతాల ద్వారా దేశ ప్రజలను ఏకం చేసి స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీ చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే కసిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ చూపిన శాంతి బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగి సమాజ శాంతి స్థాపనకు బాటలు వేయాలన్నారు. శాంతి, సహనం ప్రగతికి మార్గమని ఆయన పేర్కొన్నారు . గాంధీజీ ఆశయాల కనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతూ గ్రామాల అభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకోమాలని అందుకే సీఎం రేవంత్ రెడ్డి గ్రామ స్వరాజ్య స్థాపన దేయంగా పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి,పెంటారెడ్డి, సురేందర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, శంకర్, భీష్మ చారి, దేవయ్య, వెంకటరమణ, సాయిలు, జంగం సుగుణ, సత్యనారాయణ, అంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన అబాండెడ్ వాహనాలకు బహిరంగ వేలం: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు



**గద్వాల జనవరి 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఆయా కేసులలో, పోలీసుల తనఖీలలో పట్టుబడి ఎవరు గుర్తించ లేని వాహనాలకు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ చైర్మన్ గా,డి.ఎస్పీ వై.మోగిలయ్య,గద్వాల్ సిఐ టి. శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,ఆర్.ఐ వెంకటేష్, సూపరింటెండెంట్ నాగేందర్ సభ్యులుగా ఉన్న కమిటీ సమక్షంలో గురువారం 73(స్క్రాబ్ )వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జిల్లా కేంద్రం లోని పోలీస్ సాయుధ దళ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహించగా, హైదరాబాదు కు చెందిన బిడ్డర్ జహీర్ అత్యధికంగా రూ.3,46,000లకు వేలం పాడి, వాహనాలను దక్కించుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ వేలంలో గద్వాల్ తో పాటు హైదరాబాద్, మహబూబ్ నగర్,కర్నూల్ మరియు వనపర్తి ప్రాంతాలకు చెందిన 30 మంది బిడ్డర్స్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**– మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి**

**– శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం కు మైక్ సెట్ వితరణ**



**కల్వకుర్తి,జనవరి 30 (ప్రజా జ్యోతి)**

గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తానని మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 20వేల రూపాయలు విలువ చేసే మైకు సెట్ ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని దేవాలయాలకు తన వంతు సహాయ సహకారాన్ని అందిస్తానని గ్రామ సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, దేవస్థాన కమిటీ సభ్యులు సత్యపాల్, చెన్నయ్య, గోరేటి మల్లేష్, కిరణ్, శ్రీశైలం,రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## తాసిల్దార్ ను సన్మానించిన మాజీ సర్పంచులు

**చిన్నకోడూర్ ,జనవరి 30 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన .తాసిల్దార్ హరి కిరణ్ కుమార్ ను ఘనంగా మాజీ సర్పంచ్ లు మెట్ల శంకర్,గాజుల బాబు, ఘనంగా శాల్వలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాబు ,నర్సింలు ,యువ నాయకులు రాకేష్, భాస్కర్ ,దశరథం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్






**- గంట పాటు అన్ని వార్డుల పరిశీలన**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి30:**

నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు గంటల పాటు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ముందుగా ఆస్పత్రిలోని పీపీ యూనిట్ కి వెళ్లి ఏ ఎన్ సి రిజిస్ట్రేషన్, వాక్సినేషన్ గురించి మెడికల్ అధికారి బాలాజీని అడిగి తెలుసు కున్నారు. తర్వాత బ్లడ్ బ్యాంక్ లో నిల్వ ఉన్న రక్త నిల్వల రిజిస్టర్లను పరిశీలించి, బ్లడ్ బ్యాంకులో ఎంతమంది పనిచేస్తున్నారని ఆరా తీశారు. ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన బ్లడ్ ప్యాకెట్లను చూసి, ఏ ఏ బ్లడ్ గ్రూప్ రక్తం అందుబాటులో ఉందని అడిగారు. కాల పరిమితి దాటిన వాటిని ఉపయోగించ వద్దని ఆదేశించారు. ప్లేట్ లెట్ల ప్యాకెట్లను కూడా కలెక్టర్ పరిశీలించారు. సింగిల్ డోనర్ ప్లేట్ లెట్స్ తీసే విభాగంలో యంత్రాన్ని చూసి పని చేస్తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఔట్ పేషంట్ విభాగంలో రోజుకు ఎంతమంది రోగులు వస్తుంటారని కంప్యూటర్లో రోగుల పేర్లను చూశారు. ఇన్ వార్డుకి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. బెడ్లపై దుప్పట్లను ఎప్పటికప్పుడు మార్చాలని అక్కడి సిబ్బందికి సూచించారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పై అంతస్తు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డును, ఎక్స్ రే, ఐసిటిసి విభాగాన్ని చూశారు. అలాగే వెనక వైపు గల మెటర్నటీ వార్డు, ఆపరేషన్ థియేటర్, సీ సెక్షన్ వార్డు, ఆర్థోపెడిక్, సర్జికల్ వార్డు, జనరల్ వార్డును పరిశీలించారు. చివరగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ మోహన్, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా నారాయణ పేట మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రిని సందర్శించి నప్పుడు జిల్లా ఆసుపత్రిలోని 8 విభాగాలను మెడికల్ కళాశాల కింద అంతస్తులోకి మార్చే విషయంపై చర్చించారు. అయితే ఆసుపత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఎప్పుడు ఎవరిపై పడుతుందోనని భయాందోళన పరిస్థితి నెలకొందని, ఆస్పత్రి భవనం మరమ్మతు పనులు చేసే వరకు మెడికల్ ఆసుపత్రిలోనే అన్ని విభాగాలను మార్పు చేసి ఇక్కడ మాత్రం ఏం సీ హెచ్ ( మదర్ అండ్ చైల్డ్ హెల్త్) విభాగాన్ని కొనసాగించాలని వైద్యులు మోహన్, మల్లికార్జున్ కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ ముందుగా ఆరోగ్య శాఖ కార్యదర్శి ఆదేశాలను అమలు చేయాలని, మరమ్మ తు పనులకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని సూచించారు. అయితే మెడికల్ కళాశాల పర్యవేక్షణలోనే ఆసుపత్రి నడుస్తోందని,ఇంకా టెకెన్ ఓవర్ కాలేదనే విషయాన్ని వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని అంశాలతో ఒక నివేదిక తయారు చేసి ఇవ్వాలని సందర్భంగా కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. అంతకు ముందు ఉదయం మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలను కలెక్టర్ పరిశీలించారు.

# దండోరా దళపతి ఫోటో కి పాలాభిషేకం



**జగదేవపూర్:జనవరి30(ప్రజాజ్యోతి)**

జగదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ స్థానిక నాయకులు మచ్చ బాబు,దినేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు పద్మ శ్రీ అవార్డు రావడం పురస్కరించుకొని మంద కృష్ణ మాదిగా చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకి రావటం దళిత బహుజనులకు గర్వకారణం అని అన్నారు. దేశ నలుమూలల పెదల తరఫున నిరంతరం పోరాటం చేసిన ఘనత మంద కృష్ణ మాదిగ ఒక్కరికే దక్కుతుంది అని తెలిపారు. గతంలో పెదలు, బడుగు బలహీన వర్గాల ఆరోగ్యంకోసం, వృద్ధులు, వికలాంగుల పింఛన్ల కోసం ప్రభుత్వల పై ఒత్తిడి తెచ్చి వాటిని పేద ప్రజలకు అకింతం చేసిన నాయకుడు అని గుర్తు చేశారు.మంద కృష్ణమాదిగ ఎస్సీ కులంలో ఉన్న అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు రావాలి అంటే అది కేవలం వర్గీకరణతోనే సాధ్యం అవుతుంది అని కఠోర దీక్షతో కుటుంబానికి దూరం అయ్యి నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ నేడు వర్గీకరణ చివరి దశకు తెచ్చారు అని గుర్తు చేశారు. మంద కృష్ణమాదిగ అంటే నవ యుగా అంబేద్కర్ వారసుడు అని దళిత జాతి ముద్దు బిడ్డ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మచ్చ మహేష్, తుర్కపల్లి నాగరాజ్, మచ్చ అశోక్, గడ్డం ఉపేందర్, నర్మేట రాజు,కోరమైన యాదగిరి, గడ్డం రాజు,మచ్చ హరి ప్రసాద్, గడ్డం భాను, శ్రీధర్ అరవింద్, కోరమైన మహేష్, చక్రి, ప్రణయ్, రవి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చెబర్తి లో మహాత్మా గాంధీకి ఘన నివాళి మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు రాందాస్ గౌడ్

**మర్కూక్ జనవరి 29(ప్రజాజ్యోతి )**

మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు అని వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ అన్నారు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గ్రామపంచాయతీ తాజా మాజీ పాలకవర్గం, సారథి ఫౌండేషన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ అశోక్,తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, ఎమ్మార్ పీస్ రాష్ట్ర నాయకుడు జాలిని యాదగిరి, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, స్వేరో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చిన్ని కృష్ణ మాట్లాడుతూ భారత దేశానికి శాంతి యుత మార్గంగా స్వాతంత్రం రావడానికి ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సిద్దేశ్వర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నర్సింలు సార్, మాజీ కో అప్షన్ సభ్యుడు నయిం షరీఫ్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్, మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ సంజీవ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గ్యార మల్లేశం,జయరాం, తోట బాలకృష్ణ, గంధమల్ల తిరుపతి, తోట ఆంజనేయులు,విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## గాంధీజీ కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పండి



**జగదేవపూర్: జనవరి 30 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలకు జనవరి 30 నాటికి 420 రోజులు పూర్తవుతున్న సందర్భంగా సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ కలలోకి వచ్చి బుద్ధి చెప్పేలా బాపూజీకి విజ్ఞప్తి చేస్తూ, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి బుద్ధి లేని ఈడూప్లికేట్ గాంధీలకు బుద్ధి ఇవ్వాలని కోరుతూ మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ ఛైర్మన్ ఇంద్ర సేనా రెడ్డి, మాజీ కో ఆప్షన్ ఏక్బల్, మాజీ ఎంపీటీసీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్,స్థానిక గ్రామ అధ్యక్షులు బుద్ద నాగరాజు,బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రాజు గౌడ్, నాయకులు బాల కిషన్, కరుణాకర్, కనకయ్య, శ్రీను, కరుణాకర్, మహేష్, సత్యం, యాదగిరి, ఐలయ్య, రాజు, నరేష్, హరి ప్రసన్న రెడ్డి, మల్లేశం మాజీ సర్పంచ్ లు వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా అదరించండి

**- ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నకృష్ణ రెడ్డి**



**జగదేవపూర్: జనవరి 30 (ప్రజాజ్యోతి)**

మెదక్, నిజామాబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తనకు అవకాశం ఇవ్వాలని ప్రొఫెసర్ చెన్న కృష్ణ రెడ్డి మర్పడగ కోరారు. గురువారం జగదేవపూర్ లోని ప్రెస్ క్లబ్‌లో విలే కరులతో మాట్లాడారు. త్వరలో జరగనున్న మెదక్, నిజామా బాద్, అదిలా బాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తను పోటీ చేస్తున్నట్లు వివరించారు. సిద్దిపేట జిల్లా వాసిగా ఇక్కడనుండే విద్యా ప్రస్థానం మొదలుపెట్టి ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేయడం జరిగిందన్నారు. విద్యార్థి దశలోనే వివిధ సమస్యలపై విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు వివరించారు. పదవి విరమణ తర్వాత ప్రజాసేవలో ఉండాలని ఉద్దేశంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నట్లు చెప్పారు. చట్టసభల్లో ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారు, మేధావులు ఉండాలని ఉద్దేశంతో తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ యువ శక్తి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలంగాణ ఏ విధంగా సాధించామో జెండాలు అజెండాలు పక్కనపెట్టి తమను గెలిపించాలని ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పట్ట భద్రులు తమకుమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. స్పందించి ఒప్పించి గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. సమావేశంలో రామచంద్రా రెడ్డి, నర్సింహా రెడ్డి, రాంరెడ్డి, మహేందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్ యజమాని పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి








-స్కూల్ గుర్తింపును తక్షణమే రద్దు చేయాలి.
-సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్ర పార్టీ జిల్లా నాయకుడు దానయ్య
-స్కూల్లో 2వ తరగతి చదువుతున్న విరాట్ అనే విద్యార్థిని తీవ్రంగా చితకబాధడం చాలా బాధాకరం
-తక్షణమే కలెక్టర్ చర్యలు తీసుకుని ఆస్కూలు గుర్తింపును రద్దు చేయాలి.
-ఐజలో చదువు చెప్పడం కాదు చదువు పేరుతో వ్యాపారం చేస్తున్న స్కూల్ యజమాన్యులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 30:

సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ.అలంపూర్ నియోజకవర్గం ఐజ పట్టణంలోని కృష్ణవేణి ప్రయివేట్ హైస్కూల్లో జరిగిన సంఘటన దురదృష్టకరం.రెండో తరగతి చదువుతున్న పిల్లవాని ఇష్టం వచ్చినట్టు కొట్టడం చాలా బాధాకరం. మరి ఇంత జరిగిన కూడా స్కూల్ యజమానిపై ఎంఈఓ చర్యలు తీసుకోకుండా కేవలం ఆటీచర్ ని తొలగిస్తాను అని చెప్పడం సమంజసం కాదు అని అన్నారు స్కూళ్లలో ఏ స్కూల్ కి ఏ అర్హత ఉంది ఏ స్కూల్లో ఏ సౌకర్యాలు ఉన్నాయి అనే విషయము ఇంతవరకు ఎంఈఓ లకు తెలియదు.స్కూల్లో అభం శుభం తెలియని చిన్న పిల్లలను చిత్రహింసలు పెట్టి శరీరంపైన వాతలు పడేటట్టు చితకబాధడం తీవ్రమైన నేరం.ప్రవేట్ స్కూళ్లలో నాణ్యమైన విద్యను అందించకుండా మరియు సరైన సదుపాయాలు సౌకర్యాలు కల్పించకుండా కేవలం ఫీజుల పేరుతో విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమని అన్నారు.ఇప్పటికే ఆ విద్యార్థి తల్లి ఐజ మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగింది.ఇంత జరుగుతున్న కూడా ఆ మండల ఎంఈఓ గాని డీఈఓ గానీ దీని పైన స్పందించి యజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం సమంజసం కాదని అన్నారు.ఇంతవరకు మండల ఎంఈఓ ప్రైవేట్ స్కూల్లో విజిట్ చేసి విద్యా ప్రమాణాల గురించి తనిఖీ చేయకపోవడం శోచనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ లో కాని మరియు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో కాని ట్రైనింగ్ పొంది టెట్లో ఎలిజిబిలిటీ సాధించిన వారికి మాత్రమే ప్రవేశాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి.పేరుకే ప్రైవేటు స్కూల్ తప్ప వాటిలో ఎటువంటి నాణ్యమైనటువంటి విద్యా ప్రమాణాలు లేని కారణంగా విద్యార్థులకు నాణ్యమైనటువంటి విద్యా అందక భవిష్యత్తులో ముందుకు వెళ్లలేని పరిస్థితి తక్షణమే జిల్లాలో విద్యా ప్రమాణాలు లేనటువంటి స్కూళ్లను రద్దు చేయాలని దానయ్య డిమాండ్ చేశారు.

# కెసిఆర్ చొరవ తోనే కూడవెల్లి కి గోదావరి జలాలు

-మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట జనవరి30 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ ప్రధాత, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తోనే కూడవెల్లి వాగుకు గోదావరి జాలాలతో జలకళ వొచ్చిందని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి కి స్పందించి నీటిని విడుదల చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, విడుదల చేయించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లకు రైతాంగం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ వొస్తేనే మన కరువు గోస తీరుతుందని చెప్పిన కెసిఆర్ కేవలం మూడేళ్ల లో కాళేశ్వరం నుండి కొండపోచమ్మ వరకు ప్రాజెక్టులు పూర్తి చేసి గోదావరి జలాలను పారించడం జరిగిందన్నారు. కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యి అన్నట్లు ప్రాజెక్టులు నిర్మించి, నీళ్లతో ఉన్నప్పటికీ కేవలం గేట్లు విడవడానికే ప్రభుత్వం కు కష్టమవుతుందన్నారు. గోదావరి జలాలు రాకముందు వర్షాకాలం లో కూడ నీళ్లు లేక కూడవెల్లి వట్టిపోయిందన్నారు.. మల్లన్న సాగర్ నిర్మించిన తర్వాతే గోదావరి జాలలతో కూడవెల్లి జీవనది గా మారిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం కు రైతులపై చిత్త శుద్ధి లేదని, రుణమాఫీ అసంపూర్తిగా అమలు చేశారని,



రెండు విడతల రైతుబందు వేయలేదన్నారు.. ప్రభుత్వంలు వొస్తుంటాయి పోతుంటాయి కానీ, ప్రజల కోసం చేసిన పనులే కలకాలం నిలిచిపోతాయన్నారు.. రాజకీయ విమర్శలు పక్కన పెట్టి ప్రాజెక్టుల ఉప కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నారు..

## గద్దరన్న పై అనుచిత వాఖ్యాలు చేసిన బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి

– బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

రాయపోల్ జనవరి 30 ప్రజాజ్యోతి:



ప్రజాయుద్ధ నౌక గద్దరన్న పై అసంబద్ధ,అనుచిత వ్యాఖ్యాలు చెసిన కేంద్ర హెూం శాఖ సహయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు.గురు వారం రాయపోల్ మండల కేంద్రం లో గద్దరన్న జయంతోత్సవ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గద్దరన్న బిజెపి కార్యకర్తలను చంపాడని బండి సంజయ్ మంత్రిగా కాకుండా విధి రౌడిల మాట్లాడుతున్నాడని మండి పడ్డారు. ప్రధాని మోడి గద్దరన్న సేవలను పొగిడితే ప్రధాని మాటలకు విరుద్దంగా బండి సంజయ్ మాట్లాడటం చూస్తుంటె సంజయ్ కు మానసిక పరిస్థితి బాగలేనట్లుందని వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరాలని సూచించారు. శుక్రవారం నాడు హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే గద్దరన్న జయంతి సభకు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, నాయకులు విష్ణు,ప్రకాశ్, మాసాన్ పల్లి రాజు,కనకయ్య, బొడ్డు రాజు, బ్యాగారి రాజయ్య, అంజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దరన్న పై అనుచిత వాఖ్యాలు చేసిన బండి సంజయ్ ని పదవినుండి తొలగించాలి.

– బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి

ప్రజాయుద్ధ నౌక గద్దరన్న పై అసంబద్ధ, అనుచిత వ్యాఖ్యాలు చెసిన బండి సంజయ్ని కేంద్ర హెూంశాఖ సహయమంత్రి నుండి తొలగించాలని గురువారం నాడు గజ్వేల్ అంబేడ్కర్ విగ్రహం వద్ద గద్దరన్న జయంతోత్సవ వాల్ పోస్టర్ విడుదల సందర్బంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గద్దరన్న బిజెపి కార్యకర్తలను చంపాడని బండి సంజయ్ రాజ్యాంగబద్ధ మంత్రి పదవిలో ఉండి రాజ్యాంగానికి విరుద్దంగా విధి రౌడిల మాట్లాడుతున్నాడని మండి పడ్డారు. ప్రధాని మోడి గద్దరన్న సేవలను పొగిడితే ప్రధాని మాటలకు విరుద్దంగా బండి సంజయ్ మాట్లాడటం చూస్తుంటె సంజయ్ కు మానసిక పరిస్థితి బాగలేనట్లుందని వెంటనే ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరాలని సూచించారు. శుక్రవారం నాడు హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే గద్దరన్న జయంతి సభకు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ కార్యదర్శి బ్యాగరి వేణు, మండల అద్యక్షుడు దారాశి చంద్రం, మల్లేశం, యాదగిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

– హిమాచల్ ప్రదేశ్ అధ్యయన బృందం



చిన్నకోడూర్,జనవరి 30 (ప్రజా జ్యోతి):

దేశంలో వివక్షత ఎదుర్కొంటున్న దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ సబ్ ప్లాన్ ఉద్యమకారులు సుక్దేవ్ విశ్వాస్, బిమ్లా విశ్వాస్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్న కోడూర్, సిద్దిపేట అర్బన్ మండలాలలో పర్యటించారు. ఎస్సీ సర్పంచిగా ఉత్తమ అవార్డు పొందిన అనంత సాగర్ గ్రామాన్ని సందర్శించి ఎస్సీల జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సబ్ ప్లాన్ నిధుల దార నిర్మించిన కుల సంఘం భవనం, అంగన్వాడి కేంద్రం, సిసి రోడ్లు పరిశీలించారు. చేలకలపల్లిలో రోడ్డ జాకబ్ దళిత బంధు పథకం ద్వారా ఏర్పాటుచేసిన పాడ్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్ని సందర్శించి పరిశీలించారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి బాలికల గురుకుల పాఠశాల, డిగ్రీ కళాశాలను సందర్శించి ఎస్సీ సప్లై నిధులు సమకూర్చే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాన్ అమలు కోసం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమి స్తున్నట్లు చెప్పారు. ఇక్కడ సేకరించిన అంశాలను తమ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామంటూ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫర్ దళిత్ స్టడీస్ ఫీల్డ్ ఆఫీసర్ దినేష్, ప్రోగ్రెసివ్ పేరెంట్ లీగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్ల శంకర్, ప్రతినిధులు గాజుల బాబు, పొన్నాల నర్సింలు, డబ్బు దశరథం, భూపాల్, జమున, వనిత తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకి శుభవార్త

**– రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం**




**రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి:**

ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ ఆధ్వర్యంలో త్వరలో తెలంగాణ ప్రభుత్వం ద్వారా వెలువడనున్న పోలీస్ కానిస్టేబుల్ మరియు ఎస్సై తో పాటు అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ నీల చంద్రం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకి అందుబాటు లో ఉన్నంత ప్రమాణలతో కూడిన శిక్షణను అందించి , ప్రభుత్వ ఉద్యోగులుగా మల్చాలనే లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వెలువడిన ,ఆర్ ఆర్ బి గ్రూప్ డి మరియు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో వాయు అగ్ని వీరుల గాను కోచింగ్ జరుగుతున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 1 మరియు రెండవ తేదీలలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ మరియు ఎస్సై పోస్టులకు గాను ఫ్రీ డెమో క్లాసెస్ జరుగుతున్నందున. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నంబర్స్ ను 9392691069, 9948643620 కాంటాక్ట్ చేయాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో జైపాల్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, నవీన్, రమేష్, అంజాద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూడవెల్లి రామలింగేశ్వరుని ప్రత్యేక పూజలు నిర్వహించిన

**–భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు**

**శ్రీరాముడు స్వయంగా ప్రతిష్ఠించినదే ఈ రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రం**

**రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి**



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కూడెల్లివాగు సమీపనా వెలిసిన పార్వతీ సమేత రామ లింగేశ్వర స్వామిని గురు వారం నాడు శ్రీరామ కోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామ కోటి రామరాజు దంపతులు దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సం దర్భం గా మాట్లాడు తూ శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్ఠించారని ప్రతీతి. అందుకే రామలింగేశ్వర క్షేత్రంగా పిలుస్తు న్నారన్నారు. అనంతరం రామకోటి రామరాజును దేవాలయం వారు ఘనంగా సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు ఆచార్య సాకేత్ శర్మ పాల్గొన్నారు.

## ఉపాధి హామి మహిళ కూలీ కుటుంబాల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

**– డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్**

**జగదేవపూర్: జనవరి 30 (ప్రజాజ్యోతి)**



గౌవర్ధనగిరిలో ఉపాధిహామి మాహిళ కూలీ కుటుంబాల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్న పేట మండలం గౌవర్ధనగిరి సంజివరాయిని గుట్ట కింద పని చేస్తున్న సమయంలో జరిగిన ప్రమాద సంఘటనలో మరణించిన సరోజ, మమత తల్లి కూతురుల కుటుంబాల ను,గాయపడి హుస్నాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న కూలీలను డిబిఎఫ్ బృందం పరామర్శించినది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉపాధి హామి పని ప్రదేశం ,జరుగుతున్న పనుల పై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపొవడం వల్లనె ప్రమాదం జరిగి కూలీల మరణించిన సంఘటన పై సంఘటన పై న్యాయ విచారణ వేయాలని డిమాండ్ చేశారు. ఇ ప్రమాదం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.ఇద్దరు మహిళ కూలీలు, అయిదుగురు కూలీలు గాయపడ్డప్పటికి మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ లు సంఘట స్థలాన్ని సందర్శించకపోడం తగదన్నారు. మంత్రి, కలెక్టర్ వెంటనే బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన మహిళ కూలీకుటుంబాలకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, మృతుల కుటుంబాల కు ఉపాధి కల్పించాలని, మమత పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలన్నారు. గాయలపాలై వరంగల్ యంజియం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న స్వరూపకు 5 లక్షల నష్టపరిహారం, వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. గాయాల పాలైన మరో నాలుగు కుటుంబాల కు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. వారు పనిచేయలేరు కాబట్టి వంద రోజుల వేతనం ఒకసారి చెల్లించాలని కొరారు. రైతు భీమా లాగా కూలీలకు పది లక్షల భీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు.ఇకనైన ఇందిరమ్మ ఆత్మీయ భరొసా పథకానికి ఉపాధి హమి షరతును ఎత్తివేయాలన్నారు. డిఆర్ డిఓను కలిసి కుటుంబాన్ని అదుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు సామాజిక వేత్త పొచబోయిన శ్రీహరి యాదవ్, ఐలయ్య,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు పాల్గొన్నారు.

## గద్దర్ ను అవమానించిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**–టియు జేఏసీ డిమాండ్.**

**రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి**



గద్దర్ ను పద్మ శ్రీ అవార్డులపై అనుచితంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ఈ వాక్యాలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు.గురువారం గజ్వేల్ అంబేద్కర్ భవన్లో గద్దర్ జయంతి సందర్భం గా టియు జెఏసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గద్దర్ పద్మ అవార్డు పై బండి సంజయ్ చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తూ బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గద్దర్ కు నివాళులు అర్పిస్తూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, స్మృతి భవనం ఏర్పాటు చేయాలన్నారు. 20 లక్షల ఆరోగ్య భీమా పథకం అమలు చేయాలని రూ .30 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు.అలాగే ప్రతి జిల్లాలో ఉద్యమ అమరకళాకారుల భవనం ఏర్పాటు చేయాలి. నిరుద్యోగులకు ఉద్యమ కళాకారులకు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోలక్ యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, కోశాధికారి చంద్రన్న ప్రసాద్, ఉపాధ్యక్షులు అంజలి, పెద్ద యాదగిరి, రాష్ట్ర నాయకులు గంగిరాజు, రాజయ్య, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, కొమ్ము శంకర్, లలిత,జర్నలిస్ట్ పుట్ట రాజు, తాటి నాగభూషణం, కాళిదాసు, శారద ,గోదావరి, చంద్రకళ, సుజాత, నరసింహా, ఆర్ఎంపి డోలు దెబ్బ యాదగిరి, సిహెచ్ నరేష్, బక్కని యాదయ్య, గూడెల్లి వెంకట్, కనక ప్రసాద్, యాదగిరి, దిలాల్ పూర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

**–అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు**

**రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి:**



ప్రపంచ వాగ్గేయకారుడు తాత్వికవేత్త ప్రజాయుద్ధనౌక గద్దర్ 77 వ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ వేడుకలను లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆస శ్రీరాములు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 31 శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించే జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గద్దర్ సామాజిక న్యాయం కోసం, అణగారుల వర్గాల ఆత్మగౌరవం కోసం అణచివేత,దోపిడి, బానిసత్వం,వెట్టి చాకిరి నిర్మూలన కోసం తన ఆట పాట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన వ్యక్తి గద్దర్ అన్నారు. భారత ప్రజల సాంస్కృతిక ఆటపాటలకు చైతన్యం కలిగించిన వ్యక్తిగా గత 50 సంవత్సరాలు అనేక రూపాలలో ప్రతి ఉద్యమాలకు ఊపిరి పోసిన వ్యక్తి అందరికీ ఆదర్శప్రాయుడు గద్దర్ అని అభిప్రాయపడ్డారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తే గద్దర్ తన ఆట పాట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని చెప్పారు. సుమారు 15 సంవత్సరాలు పాటు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగానికి చిల్లులు పొడుస్తున్నారని ప్రభుత్వాలు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని రాజ్యాంగం భారతదేశ ప్రజల ప్రాథమిక హక్కుని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గద్దర్ అన్న విస్తృతంగా ప్రచారం చేశారు. తాను స్వయంగా ఓటు హక్కు వినియోగించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరూ తమ ఓటును వెయ్యాలని ఓట్ల విప్లవం రావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమానమైన ఓటు హక్కు కల్పించారని దాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తన మాట పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. గద్దర్ పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసి ప్రతి ఒక్కరు ముందుకు సాగే విధంగా ప్రచారం చేయవలసిన బాధ్యత అనుసరిం చవలసిన బాధ్యత ఉందని అస శ్రీరాములు పేర్కొన్నారు. అలాగే శుక్రవారం జరిగే గద్దర్ జయంతి ఉత్సవాలను గద్దర్ అభిమానులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మంచాల చిరంజీవులు, అంబాల రాము గౌడ్**

**- ఘనంగా గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకలు**



**చేర్యాల(ప్రజా జ్యోతి):**

నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మంచాల చిరంజీవి గుప్తా, 4వ వార్డు ఇంచార్జి అంబాల రాము గౌడ్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం చేర్యాల పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిరంజీవులు గుప్తా, రాము గౌడ్ మాట్లాడుతూ. గాంధీ మహాత్మున్ని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని పిలుపునిచ్చారు. ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని సూచించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. ప్రధానంగా సత్యం,అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడం లో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో, ఎండి ఖాజా, వెలుగల నాగరాజు, పోతుగంటి ప్రసాద్, వెలుగల దుర్గయ్య, కాటం శ్రీనివాస్, తాటిపాముల పర్శరాములు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూమని బాలరాజు, మేడిచేలిమి రాకేష్, మల్లిగారి నర్సింహులు,సత్యం గౌడ్, వెంకటయ్య గౌడ్, కనకచంద్రం, బండి శ్రీను, పిన్న మౌళి, పోలోజు ఆంజనేయులు, బుట్టి బిక్షపతి, వెంకటేష్, తుమ్మలపల్లి సంతోష్, నీలం చింటూ తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల ను రెవెన్యూ డివిజన్ చేయాలని మహా ధర్నా

**చేర్యాల (ప్రజాజ్యోతి)**



చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల అంబేద్కర్ చౌరస్తాలో రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొన్నారు...అంతకు ముందు చేర్యాల గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయాలని ర్యాలీ నిర్వహించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి,ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయడానికి చేర్యాల ప్రాంతానికి అన్ని అర్హతలు ఉన్నాయని,నాటి నిజాం రజాకార్లతో పోరాడిన చరిత్ర ఈ ప్రాంతానిదని అన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు ప్రాంతాలను రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేశారని,అదే విధంగా అన్ని అర్హతలు ఉన్న చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు...చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది తప్ప ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఇక్కడి ప్రాంత ప్రజలు చేస్తున్న ఉద్యమాలను గుర్తించి ప్రభుత్వం చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయాలని కోరారు...గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజనుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావలి ప్రకారం చర్యలు

**- పిబ్రవరి 27 న పోలింగ్, మార్చి 3 న ఓట్ల లెక్కింపు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 30**



ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసిఐ), న్యూఢిల్లీ, కరీంనగర్ ,మెదక్ - నిజామాబాద్- అదిలాబాద్ - ఉపాధ్యాయ నియోజకవర్గం ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల తేదీలను 29-01-2025న ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు షెడ్యూల్ కు సంబంధించి సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటిఫికేషన్ 03 ఫిబ్రవరి 2025 న జారీ అవుతుందని.. నామినేషన్లు సమర్పించడానికి చివరి తేదీ 10 ఫిబ్రవరి, స్క్రుట్నీ 11 ఫిబ్రవరి, నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు చివరి తేదీ 13 ఫిబ్రవరి, పోలింగ్ 27 ఫిబ్రవరి 2025న ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు జరుగనుందన్నారు. ఓట్ల లెక్కింపు 03 మార్చి 2025 న ప్రారంభమవుతుంది అని, ఎన్నికల ప్రక్రియను 08 మార్చి 2025లోగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఎమెల్సి ఎన్నికల షెడ్యూల్ వచ్చినందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ ) తక్షణమే అమలులోకి వస్తుందని..మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . మెదక్ జిల్లాలోని పోలీస్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్ యొక్క ఈ ఆదేశాలను గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మెదక్ రాహుల్ రాజ్ వెల్లడించారు. ఇ టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ శ్రీనివాసరావు, సంబంధిత ఆర్డీవోలు, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉన్న విద్య రంగ సమస్యలను పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ



**చేర్యాల (ప్రజాజ్యోతి):**

భారత విద్యార్థి ఫెడరేషన్ చేరాల డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు అలాగే ఉన్నాయని వారు తెలియజేశారు మార్పు తీసుకొస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు ఇంకా కలలాగానే మారిపోయిందని వారు అన్నారు రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కార కోసం పోరాటం చేస్తామని వారు అన్నారు సంవత్సర కాలం గడిచిన విద్యారంగం విద్యాశాఖ మంత్రి ఇంకా ఈ రాష్ట్ర ప్రభుత్వం దొరకలేదా సయంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా రంగాన్ని మొత్తం నాశనం చేస్తున్నానని వారు తెలియజేశారు రాబోయే రోజులలో విద్యారంగ సమస్యలపై పోరాటాలు క్రితంగా చేస్తామని విద్యారంగం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాన్ని ఈ తెలంగాణ రాష్ట్రంలో తీసుకొస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మైసంపల్లి రాహుల్ తాడూరి భరత్ కుమార్ డివిజన్ నాయకులు ప్రశాంత్ భరత్ రాకేష్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనల గురించి స్లొగన్స్ చేస్తూ ర్యాలీ



**మద్దూరు (ప్రజాజ్యోతి):**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, మద్దూర్ మండల కేంద్రంలో విద్యార్థినీ విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి స్లొగన్స్ చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మహబూబ్, మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి తెలుసు కోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు వాడకం ,హెల్మెట్ వాడకం, అతివేగం,రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబందించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసురత్నం సేవలు మరువలేనివి

**- జడ్పీ సీఈఓ ఎల్లయ్య**



మెదక్ ( ప్రజాజ్యోతి )

అంకిత భావంతో విధులు నిర్వహించిన ఏసు రత్నం సేవలు మరువలేనివని జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. జడ్పి కార్యాలయంలో సూపెండెంట్ గా విధులు చేపట్టిన అయన జడ్పీ కి సంబంధించిన ఉపాధ్యాయుల విషయాల్లో చాలా సేవలు అందించిన యేసు రత్నం స్పౌస్ బదిలీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లాకు కేటాయించబడ్డారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు జడ్పీ సీఈఓ ఎల్లయ్య యేసు రత్నంని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. చేసిన పనులను గుర్తు చేసుకుంటూ ఉద్యోగులు వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించి నట్లయితే ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉద్యోగుల పట్ల మంచి విశ్వాసం పెరుగుతుందని అలాంటి వారే యేసు రత్నంని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్టియు బాధ్యులు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తాల్ల. శ్రీనివాస్ , సుంకరి కృష్ణ,రాష్ట్ర బాధ్యులు రాజేందర్ రెడ్డి, రామకృష్ణ, శంకరంపేట ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ , యాదవ్ సీనియర్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డిని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ బృందం



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 30 (ప్రజా జ్యోతి):

గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని సంగంబండ ఎంపీయుపిఎస్ పాఠశాలలో 2024 లో ప్రధానోపాధ్యాయుడి పదవి విరమణ తర్వాత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున స్వయంగా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఒక విద్య వాలంటీర్ని ఇచ్చి పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి కృతజ్ఞతా భావంగా సంగంబండ పాఠశాల తరపున ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ మేడం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (ఏ ఏ పీ సి) చైర్ పర్సన్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రామాంజనేయులు, జ్యోతి ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధిపేట మున్సిపల్ కార్యాలయం వద్ద బాధితులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరం

**- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

సిద్ధిపేట( ప్రజా జ్యోతి )

ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు కూడా పెట్టుకుని కట్టుకున్న ఇంటి గోడను మునిసిపల్ సిబ్బంది ఎలా కులగోడతారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేటలో చాకలి కులానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం డబ్బులు పోగు చేసుకుని గతంలో ఓ ఇల్లు నిర్మాణం చేసుకున్నారని అన్నారు. ఆ ఇంటి నిర్మాణంలో ప్రహరీ గోడ నిర్మించేందుకు మాజీ కౌన్సిలర్ తెలిజీరు శ్రీనివాస్ యాదవ్ లక్ష రూపాయలు డిమాండ్ చేశారని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోవడంతో గతంలో ఇంటి గోడ నిర్మించకుండా అడ్డుపడి మున్సిపల్ అధికారులతో ఇంటికి కూడా కూల్చివేశారని అన్నారు. ఇంటి గోడ నిర్మాణానికి అడ్డుపడుతున్నారని బాధితులు కోర్టును ఆశ్రయించారు అని అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు ఇంటి గోడ నిర్మించడంతో మళ్లీ వచ్చి మున్సిపల్ చైర్మన్ మంజుల గారి ఆదేశాల మేరకు ఇంటి గోడ ను కూల్చడంతో బాధితులు మున్సిపల్ కార్యాలయం ముందు పోసుకొని ఆత్మహత్యయత్నని పాల్పడ్డారని అన్నారు. ఇలాంటి అనుమతులు లేకుండా ఇంటికి కూడా కూల్చివేసినందుకు బాధితులు ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డందుకు మున్సిపల్ చైర్మన్ మంజుల పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటి నిర్మాణం కోసం డబ్బులు అడిగినందుకు మాజీ కౌన్సిలర్ తెల్జీరు శ్రీనివాస్ పై కేసు నమోదు చేయాలని అన్నారు. పేద ప్రజలు పైసలు కూడబెట్టి ఇల్లు కట్టుకుంటే



టిఆర్ఎస్ నాయకుల దోపిడీల వల్ల సిద్ధిపేట మున్సిపల్ కార్యాలయం వద్ద బాధితులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధాకరమని అన్నారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సిద్ధిపేటలో రోడ్డు పై ఎక్కడ నిర్మాణాలు జరగడం లేదా మునిసిపల్ అధికారులు చైర్మన్కుఈ విషయం తెలిసి ఎందుకు మౌనం వహిస్తున్నారని అన్నారు. ఉన్నవాళ్లు కట్టుకుంటే ఒకలా లేని వాళ్ళు కట్టుకుంటే మరొక్కలా వ్యవహరించడం మానుకోవాలని అన్నారు. వాటిని వదిలి పేద ప్రజలు అమాయకులను ఇబ్బంది పెడుతుంటే చూస్తూ ఉరుకోమని అన్నారు. సిద్ధిపేటలోని మునిసిపల్ లో త్వరలోనే బిఆర్ఎస్ పాలన బోంద పెట్టుతమని మీ అరాచక పాలనను సిద్ధిపేటలో ఇక కొనసాగని వ్వమని సిద్దిపేట పట్టణ ప్రజలందరూ మీరు చేస్తున్న అక్రమాలు అవినీతిని గమనిస్తున్నారని అన్నారు.ఇలాగే వ్యవహరిస్తే వచ్చే మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ నజ్జు ఫయాజుద్దీన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హుస్నాబాద్ నియోజకవర్గ గోవర్ధనగిరిలో విషాదం





**- ఉపాధి హామీ పనులలో అపశ్రుతి**

**- బండరాళ్లు మీద పడి తల్లి కూతుళ్ళ మృతి**

**- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, జనవరి 30 (ప్రజా జ్యోతి):

ఉపాధి హామీ పనులలో అపశ్రుతి చోటు చేసుకోవడంతో సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. రోజు మాదిరిగానే ఉపాధి హామీ కూలీ పనికి వెళ్లిన కందారపు సరోజన, అన్నాజీ మమత మట్టి తవ్వుతున్న క్రమంలో ఒక్కసారిగా బండరాళ్లు పైనుండి మీద పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరూ రేణుక, స్వరూప లకు తీవ్ర గాయాలు కాగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వరూపకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ఘటన చోటు చేసుకుందని పలువురు బాధితులు ఆరోపించారు. మృతి చెందిన ఉపాధి హామీ కూలీల కుటుంబ సభ్యులకు 2 లక్షలు అందించనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక ఏసిపి వాసాల సతీష్, సిఐ కోంద్ర శ్రీనివాస్, ఎస్ఐ తోట మహేష్ తోపాటు అక్కన్నపేట మండల ఎస్ఐ విజయ్ భాస్కర్, కోహెడ మండల ఎస్ఐ అభిలాష్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వం అండగా నిలుస్తుంది: మంత్రి పొన్నం ప్రభాకర్ ఉపాధి హామీ పనులలో మృతి చెందిన, గాయపడిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు. గోవర్ధనగిరి గ్రామంలో గురువారం చోటు చేసుకున్న ఘటన పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఘటనకు సంబంధించిన కారణాలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ ఘటనపై జిల్లా అధికారులతో విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## జిల్లాకు మంజూరైన డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి చేస్తాం

జహీరాబాద్, జనవరి 30( ప్రజా జ్యోతి న్యూస్ )

జిల్లాకు మంజూరైన డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి చేస్తామని జిల్లా హార్టికల్చర్, సేరికల్చర్ అధికారి సోమేశ్వర్ రావు పేర్కొన్నారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామం లోని రైతులకు మంజూరైన డ్రిప్ పరికరాలు, డ్రిప్ పైప్ లను, బిగించుకున్న విషయమై పరిశీలించేందుకు అయన క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. అయన వెంట జహీరాబాద్ హార్టికల్చర్ అధికారి పండరి, వివిధ డ్రిప్ ఇరిగేషన్ సంస్థ ల సిబ్బంది విజయ్, మాణయ్య, సతీష్, మోహన్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా హార్టి కల్చర్ అధికారి సోమేశ్వర్ రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,400 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్ మంజూ రాయిందని, ఇప్పటి వరకు 1300 హెక్టార్ల మేర డ్రిప్ సిస్టం ను రైతులు బిగించు కున్నారని, మరో 1100 హెక్టార్లలో 750 హెక్టార్ల మేర డ్రిప్ ప్రగతిలో ఉందని తెలిపారు. తమ శాఖ మంజూరు చేసిన డ్రిప్ సిస్టంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చెరుకు అల్లంతో పాటు ఆయిల్ పామ్ పండించే రైతులకు సైతం డ్రిప్ ను మంజూరు చేశామని, ఇవి బిగించుకున్నవారి పొలాలను పరిశీ లించేందుకు క్షేత్రస్థాయిలో పర్య టిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న డ్రిప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన

- తొగుట సిఐ షేక్ లతీఫ్
- రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి

రాయపోల్ జనవరి 30 ప్రజా జ్యోతి

వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు.గురువారం రాయపోల్ మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ముగింపు సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు ఆర్టీవో జారీచేసిన చట్ట ప్రకారమే వాహనాల్లో పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించవద్దని, డ్రైవర్ ముందు సీటులో కుడి ఎడమ పక్కన ఎవరిని కూర్చోపెట్టరాదని తెలిపినారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి. ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రలు కలిగివుండాలని, వాహనానికి సంబందించిన సర్టిఫికెట్లు లేకుండా ఎవరైనా వాహనం నడిపితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలను రోడ్డుపై నిలపడం వల్ల ఇతర వాహనాలు రోడ్డుపై నిలిచి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. 18 సంవత్సరాలలోపు పిల్లలు వాహనాలు నడప రాదని, అలా నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, ఆటోలో పెద్ద శబ్దంతో మ్యూజిక్ పెట్టుకొని ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎవరైనా సెల్ ఫోనులో మాట్లాడుతూ వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ద్విచక్ర



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రాంగ్ రూట్ లో ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారికి జరిమానా విధిస్తామని, ఆటో ముందు సీట్లో డ్రైవర్ పక్కన ఎవరినైనా కూర్చున్న పెట్టుకున్నచో ఈ-చాలన్ ద్వారా జరిమానా విధిస్తామని తెలిపినారు. విద్యార్థులు ఉన్నతంగా ఉన్నత ఆశయాలతో చదువు కోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై మీ తల్లి దండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్, కనకయ్య,పోలీస్ సిబ్బంది, గ్రామ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లట్టుపల్లిలో కుష్టువాది పై ప్రతిజ్ఞ



నాగర్ కర్నూల్, జనవరి 30 ప్రజా జ్యోతి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశానుసారం గాంధీ వర్ధంతి సందర్భంగా బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో గురువారం కుష్టి వ్యాధి నియంత్రణ పై గ్రామస్తులచే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నారాయణ స్వామి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కుష్టి వ్యాధి యొక్క లక్షణాలు స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలుట, మొహం నూనె పూసినట్లు కనిపించడం, కనురెప్పలు నిద్రలో మూసు కోలేక పోవడం వంటి లక్షణాలు సాధారణంగా చూసి గుర్తుపట్టవచ్చని అన్నారు. పై లక్షణాలు గల వ్యక్తులను తొలి దశలోనే గుర్తించి రోగవ్యాప్తిని అరికట్టి, శారీరకంగా వైకల్యం ఏర్పడకుండా నివారించ వచ్చని అన్నారు. రోగులకు ఉచితంగా మందులు అందజేసి ఆరోగ్య సేవలు అందజేస్తున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారి డాక్టర్ టి.ప్రసన్న, ఆరోగ్య కార్యకర్తలు బొజ్జమ్మ, అబ్దుల్ సలీం గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీజీ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకుడు

-విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి




నాగర్ కర్నూల్,జనవరి 30 ప్రజా జ్యోతి

గాంధీజీ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకుడు అని వక్తలు అన్నారు.గురువారం గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలు మాలలువేసి నివాళులు అర్పించి ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గాంధీజీని ఎవరు ఎప్పుడు ఏ కోణంలో చూసినా ఒక ఉత్తమ వ్యక్తిత్వ లక్షణాలు పునికి పుచ్చుకున్న సంపూర్ణ రూపం ఆవిష్కరణతో నూతన ఉత్తేజాన్ని స్తుందని నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకు గాంధీజీ మార్గ దర్శకుడని, ఆయన శ్వాస పేదరికం, అంటరానితనం, నిరక్షరాస్యత నిర్మూలన, దురల వాట్లకు దూరంగా ఉండే సభ్య సమాజం వీటన్నిటికీ సమాహారమైన గ్రామీణ భారతావని ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్య సంపూర్ణ రూపం అని అన్నారు.మనసా వాచా కర్మణా ఆచరించడం ఆయన నైజమని సమాజంలో అన్యాయాన్ని ఎదుర్కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని,ముఖ్యంగా యువత పోరాట ప్రతిమ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నది మహాత్మా గాంధీ విశ్వాసం అని అన్నారు.అకుంఠిత దీక్ష దక్షతతో సత్యం అహింసలను పాటిస్తూ సత్యాగ్రహాన్ని ఆయుధంగా మలుచు కొని తన నాయకత్వంలో ఆంగ్లేయులను ఈ దేశం నుండి పారద్రోలి దేశానికి స్వాతంత్రం ప్రసాదించారని, బలాలతో పాటు బలహీనతలను కూడా ఆత్మకథలో వివరించిన ఘనత గాంధీజీ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, వెంకటశెట్టి, సాయి రెడ్డి, పాపిరెడ్డి, శ్రీనివాసులు, జానకి రాములు, ప్రసాద్, సింహారెడ్డి, కృష్ణయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు మహాత్మా..



-గాంధీ మహాత్ముడికి వినతిని అందజేసిన బిఆర్ఎస్ శ్రేణులు

-అబద్దపు హామీలతో ప్రజలను ఏమార్చడమే కాంగ్రెస్ పని అంటూ విమర్శ

అందోలు, జనవరి30 (ప్రజాజ్యోతి):

బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు మహాత్మా అంటూ జోగిపేట మధ్యరంగం క్లాక్ టవర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం బిఆర్ఎస్ శ్రేణులు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జోగిపేట మధ్యరంగం క్లాక్ టవర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తెలంగాణలోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికి 420 రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి సద్బుద్ధిని ప్రసాదించు మహాత్మా అంటూ... పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించామన్నారు. అధికార దాహంతో అమలుకు సాధ్యం కానీ హామీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అభయహస్తం అంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే తెలంగాణ ప్రజల పాలిట బస్మాసుర హస్తంగా పాలన సాగిస్తుందని అన్నారు. పథకాల అమలుకు అర్హతల పేరిట అడ్డగోలు కొర్రీలను పెడుతూ ఒకసారి సంక్రాంతికి, మరోసారి జనవరి 26కి, ఆ వెంటనే మార్చి 31 అంటూ రైతులను బూటకపు మాటలతో మోసం చేస్తున్నారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరో కొత్త



నాటకానికి తెర లేపిందని గ్రామసభలు, వార్డు సభల పేరుతో కాంగ్రెస్ నాయకులు నానా హైరాన చేస్తూ జాబితాలను ప్రకటిస్తూ మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అసలు వాళ్లు వెల్లడించే జాబితా అర్హుల జాబితానా...? దరఖాస్తుదారుల జాబితానా...? అనేది వారికే స్పష్టం లేదని, సంక్షేమ పథకాల విషయంలో మంత్రుల మాట ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా తయారైందని ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ నాయకులు ఇదొక చారిత్రాత్మక కార్యక్రమం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను ఏమార్చడానికి చేస్తున్న ప్రయత్నం ప్రజలు గమనిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు గాల్చి వాత పెట్టడం కాయమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో తెలంగాణ ప్రజలను మోసం చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని అన్నారు. మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన ఈ డూప్లికేట్ గాంధీలకు, కాంగ్రెస్ సర్కారుకు 420 హామీలు అమలు చేసే విధంగా ఆ మహాత్ముడు మంచి బుద్దిని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ డి బి నాగభూషణం, సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు పుర సంతోష్, మొగులయ్య, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, నాయికోటి అశోక్, బాబా ఖాన్, సల్మా డాక్టర్, ఎర్రగొల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్కూక్ ఎమ్మార్వో ఆరిఫా కు ఘన సన్మానం



మర్కూక్ జనవరి 29(ప్రజాజ్యోతి)

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల ఎమ్మార్వో గా నిధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎమ్మార్వో ఆరిఫా ను గురువారం బి ఆర్ ఎస్ నాయకుడు రాజి రెడ్డి, సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ మర్కుక్ మండలంలో ఎమ్మార్వో గా విధులు నిర్వహించిన ఆరిఫా ప్రజల మన్నన పొందారని, రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి మంచి అధికారిగా గుర్తింపు పొందిన ఆరిఫా ఎక్కడ ఉన్న మర్కుక్ మండల ప్రజల అభిమానం ఎప్పటికి ఉంటుందని భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కేరళ రాష్ట్ర గవర్నర్ కు పూల మొక్కతో స్వాగతం పలికిన కలెక్టర్



కొడంగల్ జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్

కేరళ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ శంషాబాద్ విమానాశ్రయం నుండి కొడంగల్ మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని సేడం తాలూకాలోని ఒక కార్యక్రమంలో పాల్గొన్నటకు వెళుతున్న క్రమంలో కొడంగల్‌లో కొద్దిసేపు విడిది చేశారు ,అంతకు ముందు కొడంగల్ కడ కార్యాలయంలో కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు అనంతరం కేరళ గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కొద్దిసేపు అధికారులతో చర్చించి తిరిగి కర్ణాటక రాష్ట్రం సేడం వెళ్లిపోయారు. కార్యక్రమం లో తాసిల్దార్ బివిజయకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

పరిగి, జనవరి 30 (ప్రజాజ్యోతి):



పరిగి పట్టణంలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు. నమ్మదగిన సమాచారం మేర కు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల అనుసారం గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ యం. ప్రశాంత్ వర్ధన్ తోపాటు టాస్క్ ఫోర్స్ అధికారులు పరిగి పట్టణంలోని విఘ్నేశ్వర ట్రేడర్స్ పైన దాడులు నిర్వహించి 80 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్ పట్టుకొని సిజ్ చేసి పరిగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడైనా కల్తీ ఆహారపదార్థాలు అమ్మిన తయారు చేసిన వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

## కుష్టు వ్యాధిని తొలి దశలోనే గుర్తించాలి జిల్లా వైద్యాధికారి కే.వీ.స్వరాజ్యలక్ష్మి

నాగర్ కర్నూల్, జనవరి 30 ప్రజా జ్యోతి

కుష్టు వ్యాధిని తొలి దశలోనే గుర్తించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే.వీ.స్వరాజ్య విజయలక్ష్మి అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కుష్టి వ్యాధి లక్షణాలు,నివారణ చర్యలు,కుష్టు వ్యాధి చికిత్సపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే.వీ. స్వరాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధిని తొలి దశలోనే గుర్తించి సమాజంలో ఇతరులకు శోకకుండా నివారణ చర్యలు చేపట్టాలని విద్యార్థులను కోరారు వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే వారి నుండి ఇతరులకు సోకకుండా నివారించవచ్చని, సామాజిక బాధ్యతగా స్వీకరించి విద్యార్థులు కుష్టు వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎం.వెంకట దాస్,డిప్యూటీ పారా మెడికల్ అధికారులు ఆకుతోట మధు మోహన్, పి.సుకుమార్ రెడ్డి, వెంకటయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, మాజీ కౌన్సిలర్ నరేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ శరత్,విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఓ మహాత్మా కాంగ్రెస్ ప్రభుత్వనికి కళ్ళు తెరిపించు.కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు.

- 420 రోజులు 420 హామీలు.
- ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు ఓ మహాత్మా.
- మండల సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే. వేణుగోపాల్ రెడ్డి.మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి.

ధారూర్ జనవరి 30 (ప్రజా జ్యోతి)

ఓ మహాత్మా ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు కాంగ్రెస్ ప్రభుత్వానికి దారి చూపించు అని 420 రోజులు 420 హామీలు అమలు చేయని ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించు ఓ మహాత్మా అని మండల సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే,వేణుగోపాల్ రెడ్డి.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి మీ ఆశయాలు స్ఫూర్తిగా బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారని సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారని తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా సమున్నతగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ గారిదని ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానం సరిగ్గా లేదని ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతున్న ప్రజలకు ఇచ్చిన హామీలు 420 ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తు



ఉన్నారని ఎన్నికలలో ఇచ్చిన గ్యారెంటీ ల కార్డుకు ఏ మాత్రం విలువ లేదని ఇచ్చిన హామీలను గంగలో కలిపారని డైవర్షన్ రాజకీయాలతో కాలం చెల్లిస్తున్నారని మండిపడ్డారు.ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేశారని పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయలేదని రైతు భరోసా వెయ్యలేదని కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వలేదని సబ్బండ వర్గాలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని విమర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్.మండల యువజన అధ్యక్షులు జైపాల్ రెడ్డి. కుమ్మరపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్.యాత్ర గౌడ్.మండల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య. యువ నాయకులు మహేష్. వెంకటేష్. యాదగిరి.భీమ్ సేన్. లక్ష్మయ్య.వెంకటయ్య. పురుషోత్తం. వెంకట్.వంశీకృష్ణ షాన్.జాంగిర్.సద్దాం.వివిధ గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పౌర హక్కులకు అనుగుణంగా ఉండాలి

మోమిన్ పేట్ జనవరి 30(ప్రజా జ్యోతి )

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలోని దుర్గం చెరువు గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల సదస్సులో తేదీ 30.01.2025 నాడు మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము గారు మాట్లాడుతూ. భారత రాజ్యాంగం మనకు కల్పించిన పౌర హక్కులకు అనుగుణంగా ప్రజలు అందరూ నడుచుకోవాలి, సమాజంలో ప్రజలు అందరూ సమానులే కటిక పేద నుండి ధనవంతుని వరకు సమానంగా హక్కులు కలవు వాక్ స్వాతంత్రం, జీవించే హక్కు, చదువుకునే హక్కు మత స్వాతంత్రం హక్కు, భావ ప్రకటన హక్కు కలదు. సమాజంలో ప్రజలు అందరూ సమానులే, అని తెలిపినాడు మరియు జీవించే హక్కు కలదు కానీ తనకు తానుగా చనిపోయే ఆత్మహత్య చేసుకునే హక్కు లేదు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆత్మహత్యలు చేసుకోకూడదు అని సూచించినాడు. ఆడవారికి కూడా చదువుకునే హక్కు ఉంది కాబట్టి ఆడపిల్లలను తప్పనిసరిగా చదివించాలి అని సూచించినారు. ఈ కార్యక్రమంలో



మోమిన్‌పేట మహిళా కానిస్టేబుల్ మల్లీశ్వరి, మోమిన్ పేట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధికారి గోవర్ధన్ గారు, జైపాల్ హాస్టల్ వార్డెన్ మోమిన్ పేట్ గారు పౌర హక్కుల గురించి తెలిపినారు మరియు దుర్గం చెరువు ప్రజలు పాల్గొన్నారు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి

**కొడంగల్ జనవరి 30 ప్రజా జ్యోతి న్యూస్ :**

గురువారం కొడంగల్ నియోజకవర్గంలో ని పలు మండలాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ లో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి పాల్గొన్న కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి . కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా బొమ్రాస్పేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు మరియు హెచ్ఎండిఏ ఫండ్స్ తో అంబేద్కర్ ఎక్స్ రోడ్ అభివృద్ధి సి ఎస్ ఆర్ మరియు అరబిందో సంస్థలచే జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హైస్కూల్లో అదనపు గదుల నిర్మాణం కోస్గి మున్సిపల్ కేంద్రంలో గవర్నమెంట్ హైస్కూల్లో అదనపు గదుల నిర్మాణం గుండు మాల్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మండల్ కాంప్లెక్స్ జిల్లా పరిషత్ పాఠశాల అదనపు గదుల భూమి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కోడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ



చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి , టౌన్ ప్రెసిడెంట్ నయీమ్, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, ఆయా మండలల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ వెంకటేష్, ఎస్ఐ పి శంకర్

**బషీరాబాద్ జనవరి 30 ప్రజా జ్యోతి**

సమాజంలో పౌరులందరూ తమ హక్కును పొందాలని తహశీల్దార్ వెంకటేష్ అన్నారు. బషీరాబాద్ మండలం అల్లాపూర్ గ్రామంలో గురువారం రోజు పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం (హెచ్ డబ్ల్యు ఓ) హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బషీరాబాద్ తహశీల్దార్ వెంకటేష్ ఎస్ఐ పి శంకర్ పాల్గొన్నారు ఈ సందర్భంలో హెచ్ ఓ డబ్ల్యు ఓ, హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాధిక, తహశీల్దార్, ఎస్ఐ, మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాజంలో పౌర హక్కుల గురించి తెలుసుకోవాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల గురించి అవగాహన ఉండాలని, సూచించారు, ప్రతి నెల ఆఖరిలో పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమం ఉంటుందని అన్నారు, నిమ్న జాతుల వారిని కించపరిచే విధంగా మాట్లాడితే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు ఉంటాయని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లే పథకాలు ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్





**ఘట్కేసర్, జనవరి 30 (ప్రజా జ్యోతి) :**

మెటల్లిలా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీ లు విజయవంతంగా అమలు చేశారాని రూ.500లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్రవ్యాప్తంగా మహి?ళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, రైతు భరోసా ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.12,000 పెట్టుబడి సాయం, గృహజ్యోతి పథకం కింద ఇళ్లల్లో వాడే 200 యూనిట్లకు ఉచిత కరెంటు, అంతే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి చేయడమే ముఖ్య ఉద్దేశంగా మన ముఖ్య మంత్రి పనిచేస్తున్నారని పెన్షన్ల పెంపు కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని అంతే కాకుండ ప్రతి వార్డు అధికారులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా ప్రతి వార్డు లో ఉన్న నిరుపేద ప్రజలను గుర్తించి వారికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నారని, గడిచిన సంవత్సర కాలంలోనే ఇచ్చిన 6 సంక్షేమ పథకాల్లో 4 పథకాలను అమలులోకి తెచ్చిన ఏకైనా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీ లు అసత్య ప్రచారాలు చేస్తే తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడుపు మల్లేష్, కుత్తడి రవీందర్,ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నాగరాజు, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వెంకట రమణ, మాజీ ఆలయ చైర్మన్ చిత్తరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సల్లూరి నర్సింగ్ రావు, కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, మాజీ ఆలయ డైరెక్టర్ మెరుగు నరేష్గౌడ్, మొయినాద్దీ సీనియర్ నాయకులు కాయుమ్, మల్లేష్ యాదవ్, రహీమ్, మాధవ్ రెడ్డి, ఎన్ఎస్యుఐ నాయకులు సాయి చరణ్ రెడ్డి, మేకల సునీల్, సల్మాన్ రాజు పాల్గొన్నారు.

## పూడూరు నాయబ్ తాసిల్దార్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**– ధరణిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడిన న్యాయబ్ తహసిల్దార్**

**పరిగి, జనవరి 30 (ప్రజాజ్యోతి):**

భూముల రిజిస్ట్రేషన్లో అక్రమాలకు పాల్పడినందుకు గాను పూడూరు నాయబ్ తాసిల్దార్ ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేస్తూ పూడూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో న్యాయబ్ తహసిల్దార్ గా పని చేస్తున్న సిహెచ్. కిషోర్ పూడూరు మండలం చనుగోముల్ గ్రామం సర్వేనెంబర్ 496 /ఏ భూమికి సంబంధించి ధరణిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల ఈ కారణంపై తక్షణమే ఆయనను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సస్పెన్షన్ కాలంలో నాయబ్ తహసిల్దార్ కిషోర్ ముందస్తు అనుమతి లేకుండా కార్య స్థానం వదిలి వెళ్ళకూడదని ఆయన ఆదేశించారు.

## 14 వార్డులో తీరిన నీటి సమస్య



**పరిగి, జనవరి 30**

పరిగి మున్సిపల్ పరిధిలో ని 14 వార్డు ఖాన్ కాలనీలో గత వారం నూతనంగా వేసిన బోరును రాబోవు వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా మిషన్ భగీరథ లైనుకు అనుసంధానం చేశారు. మాజీ కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలి మాట్లాడుతూ వార్డు లోని కొన్ని వీధులలో నీటి సమస్య వుండడం తో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే పరిస్థితిలో వచ్చేదని ఈ బోరును మిషన్ భగీరథ కు కలపడంతో ఈ సమస్య కు తీరునట్లు తెలిపారు.

## 2025 టీజీ యుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ మండల ఎంఈఓ బి మల్లేశం




**మోమిన్ పేట్ జనవరి 30 ప్రజా జ్యోతి )**

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం. మోమిన్ పేట మండల శాఖ ఆధ్వర్యం 2025 సంవత్సరం టీజీ యూఎస్ క్యాలెండర్ ను గురువారం మోమిన్ పేట్ మండల విద్యాధికారి జడ్పీహెచ్ఎస్ టేకులపల్లి జిహెచ్ఎం పవర్ శంకర్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సమ్మయ్య ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టి జి యు ఎస్ మోమిన్పేట్ మండల శాఖ అధ్యక్షులు సర్దార్ ప్రధాన కార్యదర్శి సేవియా నాయక్ సభ్యులు చవాన్ రమేష్ పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట కు ముస్తాబైన పోతం శెట్టి పల్లి ఆలయం

**– దేదీప్యమానంగా విద్యుత్ వెలుగులు**

**– ఐదు రోజులపాటు కార్యక్రమాల నిర్వహణ**



కొల్చారం (ప్రజాజ్యోతి ) జనవరి 30:

ఆదిశక్తి పరాశక్తి మాతా రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కు ఆలయాన్ని సర్వ హంగులతో ముస్తాబు చేశారు.మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కోటి రూపాయలతో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం నుండి ప్రారంభమై ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గౌడ సంఘ సభ్యులు తెలిపారు. రేణుకా మాత ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అనుగ్రహంతో నిర్వహించ బడుతుందని సంఘ సభ్యులు కొమ్ముల యాదగౌడ్, దయాకర్ గౌడ్, కొమ్ముల రాజగౌడ్, లక్ష్మగౌడ్ లు వెల్లడించారు. మొదటిరోజు శు క్రవారం నాడు గురు ప్రార్థన, గణపతి పూజ, విగ్రహాల ఊరేగింపు, పుణ్యాహవాచనం, దేవత ఆహ్వానం, అగ్ని ప్రతిష్ట, జలాధివాసం, ప్రదోషకాల పూజ, తీర్థప్రసాద వితరణ, , రెండో రోజు శనివారం ఆవాహిత దేవత పూజలు, మహా స్నానం, ధాన్య శయ్య, ఫల, పుష్ప దివాసము, ఆదివారం విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలిహరణ మహా పూర్ణాహుతి గ్రామదేవతల బోనాలు, సోమవారం లంద పూజ నిర్వహించుట మంగళవారం ఎల్లమ్మ తల్లి కళ్యాణం బోనాల సమర్పణ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రేణుకా మాతను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని సంఘ సభ్యులు కోరారు.

## త్రైమాజిక ఫలితాలను ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ముషీరాబాద్, జనవరి 30 (ప్రజా జ్యోతి) :

అకౌంటింగ్ ఇయర్ 2024–25 సంవత్సరానికి గాను డిసెంబర్ 31 త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ బరోడా 3వ త్రైమాసికానికి బ్యాంకు నికర లాభం 4837 కోట్ల(5.6శాతం) వృద్ధిని సాధించిందని బ్యాంకు ఆఫ్ బరోడా హిమాయత్ నగర్ హెడ్ ఆఫీస్ లో వెల్లడించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాలెన్స్ షీట్ ఆరోగ్యకరమైన ప్రావిజన్ కవరేజ్ నిష్పత్తిలో 93.51 శాతం వృద్ధితో బలంగా ఉందని బ్యాంకు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ ఛాయని తెలిపారు. ఆస్తులపై రాబడి 1 శాతం పైనే ఉందన్నారు. ఈక్విటీ రాబడి 17.01 శాతం కాగ నిర్వహణ లాభం 7664 కోట్లతో ఉందన్నారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 9.3శాతం ఎక్కువగా ఉందన్నారు. వడ్డీయేతరా ఆదాయంలో 34.1శాతం వార్షిక వృద్ధి సాధించి గత సంవత్సరం తొ పోలిస్తే 9.3 శాతం పెరిగిందని పేర్కొన్నారు. గ్లోబల్ అడ్వాన్స్ లో 11.8 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఆటోలోన్ 21.1 శాతం హోమ్ లోన్ 16.3శాతం ఎడ్యుకేషన్ లోన్ 16.9 శాతం వృద్ధి కారణంగా ఆర్గానిక్ రిటైల్ అడ్వాన్సెస్ 19.5శాతం పెరిగిందని మనోజ్ ఛాయని వివరించారు.

## 420 హామీల అమలులో కాంగ్రెస్ విఫలం డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

**– తల్లారంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**



చేవెళ్ల జనవరి 30(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలులో విఫలం చెందిందని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలు 420 రోజులు అవుతున్న అమలు చేయడంలో విఫలం చెందిన సందర్భంగా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహా లకు వినతి పత్రం అందజేయాలని ఆదేశాల మేరకు గురువారం చేవెళ్ల మండలం తల్లారం గ్రామంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పాల్గొని స్థానిక నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి హామీలు అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతున్న ఇంతవరకు ఎన్నికలలో ప్రకటించిన 420 హామీలలో ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేరని మండిపడ్డారు. 420 హామీలను నెరవేర్చుటకు సీఎం రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించాలని మాహత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించామని వారు తెలిపారు. గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి గాంధీజీ మంచి బుద్ధి ప్రసాదించాలని వారు గాంధీజీ విగ్రహానికి విన్నవించారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా రాక రైతులు ఆవేదన చెందుతున్నారని 6 గ్యారంటీలలో అర గ్యారంటీ మాత్రమే అమలు చేశారని ఎద్దేవ చేశారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ల పేరుతో హామీల పేరుతో గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. 100 రోజుల్లో ఇస్తామన హామీలను 420 రోజులైనా ఇవ్వకపోవడం ప్రభుత్వ చేతకాని తనం అని మండిపడ్డారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి 12 వేలు ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ పరీక్షలు రాస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసి వారిచ్చినట్టుగా సీఎం రేవంత్ రెడ్డి మందికి పుట్టిన బిడ్డలను తమ బిడ్డలుగా ప్రచారం చేసుకుంటున్నా దన్నారు. అసలు మహాత్మా గాంధీ పేరుతో గదెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా కార్యచరణ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదని 420 హామీలు నెరవేర్చేదాక ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి ఉరడి రాంప్రసాద్, మహేందర్, రామా గౌడ్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తోట చంద్రశేఖర్, తలారం శేఖర్, మాధవరెడ్డి, ఎల్లన్న, బ్యాగరీ సుదర్శన్, చేవెళ్ల గ్రామ అధ్యక్షులు జూకన్న గారి జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పృధ్వి, అసిఫ్, బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024 బంపర్ డ్రా ప్రకటన

**– విజేతలను సత్కరించనున్న ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్**

**– ప్రతి రాష్ట్రం నుండి ఒక విజేతకు 50గ్రాముల బంగారు నాణెం**

**– ఇద్దరు విజేతలకు 10 గ్రాముల బంగారు నాణాలు అందజేత పి చంద్రశేఖర రెడ్డి**




బంజారాహిల్స్, జనవరి 30 (ప్రజాజ్యోతి) :

దేశంలోని ప్రముఖ వంట నూనెల బ్రాండ్ ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కోసం 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్' బంపర్ డ్రా విజేతలను ప్రకటించిందని జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ నాణ్యమైన, సురక్షితమైన ఉత్పత్తులను అందించడం కంటే ఎక్కువగా వారు నిర్వహించే గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024వంటి ప్రత్యేకమైన ప్రమోషనల్ పథకాల ద్వారా వినియోగదారులకు మరింత చేరువ అవుతున్నారని, ఈ ఆఫర్ ప్రజలలో ఆనందాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా వినియోగ దారులు బహుమతులు అందుకున్న oదుకు మేము సంతోషంగా ఉన్నామని, అదృష్టవంతులైన విజేతలందరినీ మేము అభినందిస్తున్నామని, పథకంలో పాల్గొని దీనిని గొప్ప విజయాన్ని అందించిన వినియోగదారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ జీఎం చేతన్ పింపాలు?టే మాట్లాడుతూ. పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా గుండె ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే నూనెలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రేరేపించడమే మా లక్ష్యమని, ఈ పండుగ సీజన్కు ఉత్సాహాన్ని జోడించడానికి మా అభిమానులకు బహుమతులు అందించటానికి మేము గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024ను పరిచయం చేసామని తెలిపారు. ఈ పరిమిత కాల ప్రమోషన్ ద్వారా కస్టమర్లు ప్రతిరోజూ బంగారు నాణెం గెలుచుకునే అవకాశం లభిస్తుందని, అదే సమయంలో ఈ సీజన్లో ఫ్రీడమ్ హెల్తీ వంట నూనెల ఆరోగ్య ప్రయోజనాలను సైతం ఆస్వాదిస్తారని తెలిపారు. ఈ పథకంలో పాల్గొని దీనిని విజయవంతం చేసిన అదృష్టవంతులైన విజేతలను నేను అభినందిస్తున్నానని, ఈ పథకంలో పాల్గొని దీనిని విజయవంతం చేసిన కస్టమర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు. ప్రతి రాష్ట్రం నుండి ఒక అదృష్ట విజేత 50గ్రాముల బంగారు నాణెం అందుకున్నారని, అలాగే ప్రతి రాష్ట్రం నుండి ఇద్దరు విజేతలకు 10గ్రాముల బంగారు నాణెం లభిస్తోందని, బ్రాండ్ నిర్వహించే స్వచ్ఛత, నాణ్యతా ప్రమాణాలను వీక్షించడానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ఫ్యాక్టరీని సందర్శించిన ప్రముఖ నటుడు తనికెళ్ళ భరణి, ఇటీవలి ఫ్రీడమ్ కోర్టురూమ్ క్యాంపెయిన్లో న్యాయనిర్ణేతగా వ్యవహరించారని, ఆయనే అదృష్టవంతులైన విజేతలకు అవార్డులను అందజేశారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలలో 100 మంది వినియోగదారులు రోజుకు 1 గ్రాము బంగారం గెలుచుకున్నారని, బంపర్ డ్రాలో పాల్గొనే అవకాశాన్ని కూడా పొందారని, గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024లో పాల్గొనడానికి వినియోగదారులు ఈ మార్కెట్లలో రెండు 1లీటర్ ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ పౌచ్లను కొనుగోలు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ పథకానికి అన్ని రాష్ట్రాల నుండి అద్భుతమైన స్పందన లభించిందని తెలిపారు.

# హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లు స్కూల్ బస్ నడపొద్దు

- సిఐటియు జిల్లా నాయకులు అల్లి దేవేందర్
- హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు

చేవెళ్ల జనవరి 30 (ప్రజా జ్యోతి):

హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా స్కూల్ బస్సులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు అల్లి దేవేందర్, యూనియన్ మండల అధ్యక్షులు కిష్టయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలలో హెవీ డ్రైవింగ్ లైసెన్సులు లేకపోయినా వారితో బస్సులు నడిపిస్తున్నారని అలాంటి స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల కమిటీ చేవెళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు దేవేందర్ స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కిష్టయ్య మాట్లాడుతూ.. చేవెళ్ల మండల కేంద్రంలో కొన్ని పాఠశాలలు హెవీ డ్రైవింగ్ లైసెన్సులు లేకపోయినా వారితో బస్సులు నడిపించడం వల్ల ప్రమాదాలు జరిగితే డ్రైవర్ల అందరికీ చెడ్డపేరు వస్తుందని పిల్లలకు



ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులకు తీవ్రని అన్యాయం చేసిన వారవుతామని అన్నారు. కాబట్టి యూనియన్ జనరల్ బాడీ సమావేశం లో డ్రైవర్లందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి చేవెళ్ల పోలీస్ స్టేషన్లో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. అలాంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి,వెంకటయ్య, రమేష్, వినోద్, హరికృష్ణ పాండు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలి

- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సమీర్,చందు

చేవెళ్ల జనవరి 30(ప్రజా జ్యోతి):

గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి సమీర్ చందు అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళ గ్రామం పరిధిలో ఎంజెపిఎస్ గురుకుల పాఠశాలను ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండి.సమీర్ ,చందు మాట్లాడుతూ..జిల్లా కమిటీ పిలుపులో భాగంగా గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి కొంతమంది విద్యార్థులు అనారోగ్యాల పాలై చనిపోయిన పరిస్థితి నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలను పరిశీలించం అన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలకు నాణ్యమైనటువంటి వంట పదార్థాలు సప్లై చేయాలని అలాగే పరిశుభ్రమైన కూరగాయలు సప్లై చేయాలని వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.



గురుకుల పాఠశాలపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉంచాలని అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తాకి, ఇర్ఫాన్ , విష్ణు, సాయి, బురాన్, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# భూమలివ్వని రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలి

- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిసిన 4 గ్రామాల రైతులు
- కలెక్టర్, ఆర్డీఓతో ఫోన్లో సంభాషించిన ఎమ్మెల్యే
- రైతుబంధు ఇచ్చిన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

యాచారం, జనవరి 30 (ప్రజాజ్యోతి):

ఫార్మాసిటీ బాధిత 4 గ్రామాల రైతులు గురువారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని కలిశారు. భూసేకరణలో భూములు ఇవ్వకుండా జీవనోపాధి పొందుతున్న మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద, కుర్మిద్దతండా, మర్లకుంటతండా రైతులకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని రైతులు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అభ్యర్థించారు. రైతుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే.. కలెక్టర్, ఆర్డీఓతో ఫోన్లో సంభాషించి గతంలో రైతుబంధు ఇచ్చిన ప్రతి రైతుకు రైతు భరోసా వర్తింపజేయాలని తెలిపారు. అనంతరం రైతుల్ని కలెక్టర్ వద్దకు వెళ్లి సమస్యలను తెలియజేయాలని సూచించడంతో కలెక్టర్ వద్దకు వెళ్లి కలెక్టర్ ను కలిశారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని 1000 ఎకరాలకు రైతు భరోసా వర్తింపజేస్తామని మిగతా 1200 ఎకరాలకు ఇప్పట్లో కుదరదని తెలిపారు. అనంతరం రైతులు మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 1200 ఎకరాల రైతుల పేర్లు ఆన్లైన్ నుంచి తొలగించి టిఎస్ఐఐసి గా నమోదు చేశారని ఈ విషయమై గతంలో రైతులంతా ఆర్డీఓ వద్దకు పాదయాత్ర



చేయడంతో అప్పట్లో కొంతమంది పేర్లు ఆన్లైన్లో నమోదు చేశారని మరి కొంత మంది పేర్లు నమోదు చేయలేదన్నారు. ఆన్లైన్లో 1200 ఎకరాలు నమోదు చేయాలని మూడేళ్ల క్రితమే హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని 1000 ఎకరాలతో పాటు 1200 ఎకరాలకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలని కలెక్టర్ ను రైతులు కోరారు. మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దూస రమేష్, నాయకులు అరవింద్ నాయక్, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్, మహిపాల్ రెడ్డి, నిరంజన్, వినోద్ రెడ్డి, సమన్వయకర్త కవుల సరస్వతి, పలువురు రైతులు ఎమ్మెల్యే, కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# నిధులను వెంటనే విడుదల చేయాలి

- నిరసన వ్యక్తపరిచిన కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని కాలనీలలో అనేక సమస్యలు నెలకొన్నాయని, ప్రజా సమస్యలు గాలికి వదిలేశారని రాష్ట్ర ప్రభుత్వానికి, మేయర్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన మన్సూరాబాద్ డివిజన్ జీహెచ్ ఎమ్ సి ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది ఆ కార్యక్రమాలన్నిటికీ నిధులు వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



కేశంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి)

కేశంపేట మండల కేంద్రంలో గుంటి ఆంజనేయులు మరణించిన విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఎల్ఐసి అడ్వైజర్ సీనియర్ రిపోర్టర్ రమణయ్య గౌడ్ మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అదేవిధంగా ఈనెల 27న మృతి మృతి చెందిన ఫుల్మామిడి కృష్ణయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి సంతాపం వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి మృతి చెందిన గుంటి ఆంజనేయులు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ గంజాయి దశరథం పోలే పోగు మురళీ మోహన్ మంచ వెంకటయ్య పీ ఆంజనేయులు తిమ్మగాళ్ల సునీల్ యాదయ్య వీరమోని మల్లేష్ కడియాల యాదయ్య పులి మామిడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి: ఏ.ఐ.టీ.యూ.సీ

కల్హే ర్. 30 జనవరి ప్రజా జ్యోతి.



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ను విధుల్లోకి వెంటనే తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి కోరారు.. మరమ్మతులకు పై పెచ్చులు ఊడడానికి కారణం అంగన్వాడీ టీచర్ ఎలా అవుతుందని. నాణ్యత లోపం వలన పెచ్చులు ఊడిపడడం సహజ సిద్ధం సస్పెండ్ గురి అయిన టీచర్ యొక్క తప్పితనం కాదని. అంగన్వాడి యూనియన్ నాయకురాలు వీణ కుమారి, మంగళ, నవనీత, సుశీల, బాలమణి అంజమ్మ, శశికళ, సునీత, భాగ్య, ప్రమీలతో కలిసి మాట్లాడారు. అంగన్వాడి భవనం పైకప్పు పెచ్చులు కూలడంతో అంగన్వాడి టీచర్ని సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు పునర్ ఆలోచించి సత్వర న్యాయం చేయగలరని డిమాండ్ చేశారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి**



**చేవెళ్ల జనవరి 30(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బక్కారెడ్డి మాణిక్య రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు 420 రోజుల్లో హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాపూర్ గ్రామంలో గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్య రెడ్డి మాట్లాడుతూ… 100 రోజుల్లో హామీలను అమలు చేస్తానని 420 రోజులు గడుస్తున్న చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. సందర్భం అమలుకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉచిత గ్యాస్ ఉత్తిది అయిందని, విధానం లేని ఫ్రీ బస్సు పంచాయతీలకు దారి తీస్తుందని, ధనలక్ష్మి గ్రామం పట్టిందని దరఖాస్తులకే పరిమితం అయ్యాయని అన్నారు. సంబంధ వర్గాల సంక్షేమమే లక్ష్యమని పించన్లు పెంచుతామని నిరుద్యోగ భృతి మహిళలకు 25 వందలు ఇస్తామని ఓటు దండుకొని నేడు మచ్చుక కైనా మాట్లాడడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వాజిద్, రవికుమార్ రాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల నిరసన. మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. దరిచేరని రైతుబంధు ఇతర పథకాలు.



**కల్హే ర్. 30. జనవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాం పేట్.కల్హేర్ సిర్గాపూర్. నాగిలగిద్దా. కంగ్టి.మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలేదని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వినూత్నంగా నిరసన చేపట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి అన్ని పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరంట ప్రవీణ్ కుమార్

**చేవెళ్ల జనవరి 30(ప్రజా జ్యోతి):**



ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల మండలం మడికట్టు గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ… కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సి ల రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. వర్గీకరణతోనే మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. 30 సంవత్సరాల మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పి మాదిగల మోసం చేస్తున్నారని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 7 న వేయి గొద్దులు లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి మాదిగ డప్పుతో తరలిరావాలని పిలుపునిచ్చారు. మడికట్టు గ్రామ కమిటీ ఎన్నిక గ్రామ అధ్యక్షునిగా ధర్మసాగర్ జగన్, ఉపాధ్యక్షుడిగా న్యాలట గణేష్, ప్రధాన కార్యదర్శి ధర్మసాగర్ నాగేష్, కార్యదర్శి హరీష్, అధికార ప్రతినిధి ధర్మసాగర్ బాలకృష్ణ,అనిల్, కోశాధికారి న్యలట శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి న్యాలట అశోక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంత రాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహక సభను విజయవంతం చేయాలి విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య

**- నేడు వేయి గొంతులు లక్ష డప్పులు సన్నాహక సభ**

**- 200 డప్పులతో ర్యాలీ, సాంస్కృతిక ప్రదర్శన ఆట పాట**

**యాచారం, జనవరి 30 (ప్రజాజ్యోతి):**



ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన నేపథ్యంలో నేడు నందివనపర్తిలో నిర్వహించనున్నసన్నాహక సభను విజయవంతం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. నందివనపర్తిలో గురువారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం అంబేద్కర్ యువజన సంఘ భవనంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడారు. సన్నాహక సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. సన్నాహక సభలో భారీ డప్పుల ర్యాలీ నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. 200 డప్పుల ర్యాలీలో సాంస్కృతిక ప్రదర్శనల ఆట, పాట కార్యక్రమాలు ఉంటాయని ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. ప్రతి మాదిగ కుటుంబానికి బియన్ రెడ్డి ట్రస్ట్ సహకార ంతో డప్పుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. అన్ని కులాలు మద్దతు నిచ్చే సన్నాహక సభలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మూలి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పంది సుదాకర్, ఉపాధ్యక్షులు యంజాల వినోద్ తదిరరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు





**ఘట్కేసర్, జనవరి 30 (ప్రజా జ్యోతి) :**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి హాజరయ్యారు. మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, మాధవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఆచరణ సాధ్యం కానీ హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేసి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ తరఫున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేర వేర్చే వరకు కాంగ్రెస్ పార్టీని నిద్ర పోనివ్వమని వారిని వెంటాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్ము గోని రమాదేవి మహిపాల్ గౌడ్, బండారి ఆంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగ్ రావు, ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె షౌకత్మియ, బొక్క సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందాడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, అబ్దుల్ అజీజ్ అను బాయ్, కృప నిధి, ఎంఏ ఖలీల్, పల్లె విజయ్ గౌడ్, పడిగం వెంకటేశ్వర రావు, ఎర్రోళ్ల సత్తి, కందకట్ల రాధాకృష్ణ రెడ్డి, దేవరకొండ రాజా చారి, కూతాడి సతీష్, బిజిలి సదానంద్, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, కనుగంటి నగేష్, ఎండి నజీర్, పోతాని రాజు, మహిళా నాయకురాలు షాజహాన్ బేగం, లక్ష్మయ్య, రెడ్డబోయిన శ్రీశైలం ముదిరాజ్, రాజేష్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి.సిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓ మహాత్మా ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు

**మెదక్ (ప్రజాజ్యోతి )** జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు జగపతి కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు నాయకులతో కలసి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు జనవరి 30 నాటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 హామీల అమలులో పూర్తిగా విఫ్లమైంది కాబట్టి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్,ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.ఓ మహాత్మా

మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దారు .. అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు.

దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించి ఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరు మనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి




రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు. ఓవైపు రుణమాఫీ మోసం.. మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది. ఈ కాంగ్రెస్ సర్కారు. మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయి. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలి పోతున్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూ పలుకూ లేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారు.

420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలుచేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజురోజుకూ మితిమీరి పోతున్నాయి. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదు..ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మహాత్మా గాంధీ గారిని సవినయంగా కోరుకుంటున్నాము. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము.దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివి నివ్వాలని మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో–కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగ రెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు బీమరి.కిషోర్ జయరాజ్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, రబీ దివాకర్, మెదక్,హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ప్రభు రెడ్డి, మోచి. కిషన్,పాపయ్య, రాజు, శంకర్, చంద్రశేఖర్ గౌడ్, మధు, బట్టి. ఉదయ్, శ్రీకాంత్, సంతోష్, ఫాజిల్, అరుణ్, సాయిలు, సాయ గౌడ్, మోహన్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య,శ్రీధర్ రెడ్డి, కిరణ్, వినయ్,రంజిత్, చాంద్ పాషా, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**తిమ్మాజీపేట జనవరి 30 (ప్రజా జ్యోతి)**

ఓ మహాత్మా... మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి,మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించామని సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దమని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా జనవరి 30 న 420 రోజులు పూర్తిచేసుకుంటోందని మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం వహిస్తున్న ప్రజలను వంచిస్తూనే ఉన్నారని విమర్శించారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు.

420 హామీలు 420 రజులు

2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అమలు గాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. డిక్లరేషన్ల పేరుతో,హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని

వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా



అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చస్తున్నారన్నారు ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతుందని 2021 లోనే మా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క గారు పాల్గొన్నారు.

కేసీఆర్ గారు మానవతా దృక్పథంతో ఆలోచించి. ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు.

గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు,

?పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు.

మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచడం జరిగిందని. కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి,ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చామని కొనియాడారు

2.5 ఎకరాలు ఉన్న మాగాణి భూమిని 3.5 ఎకరాలకు పెంచామని

5 ఎకరాలు ఉన్న భూమిని 7.5 ఎకరాలకు పెంచామని కెసిఆర్ ప్రభుత్వంలో ఆరు లక్షల నలబై ఏడు వేల నాలుగు వందల తొమ్మిది నూతన రేషన్ కార్డులు జారీ చేశామని గుర్తు చేశారు.

రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదని కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ఇప్పుడున్న ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారాని బాండ్ పేపర్లు,అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారని గోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారని అశోక్ నగర్ లో తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు గుర్తు చేశారు. ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ర్డర్స్ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

?కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని మోసపోయిన ప్రజల తరుపున %దీ=ా% పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశారాని

మేము అధికారంలో ఉన్నప్పుడు కరోనా %ూశీఎని ణశీఇఅ%, నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ గారు 28,275 కోట్ల రైతు రుణమాఫీ చేశారని

రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని ఇప్పుడు రైతు భరోసా 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నారని

రైతు కూలీలకు 12 వేలు అన్నది భూటకం.

అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు.

రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10 వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ తూడి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, పీ. స్వామి,కొత్త వెంకటేష్, సలావుద్దీన్ ఖాన్,కాళ్ల నవీన్ కుమార్,కాళ్ల ప్రశాంత్,మోహన చారి, రాఘవాచారి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు